సూర్య 17వ వసంతంలోకి...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 7 డిసెంబర్ 2023 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50 | సంపుటి 17 | సంచిక 46
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ దశమి రా.2.41, హస్త పూర్తి వర్జ్యం. మ.2.19 నుంచి 4.04 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.05 నుంచి 10.49 వరకు తిరిగి మ 2.28 నుంచి 3.12 వరకు



# నేడే పట్టాభిషేకం

'తనను ముఖ్యమంత్రి పదవికి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎంపిక చేసినందుకు పార్టీ పెద్దలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దిశా నిర్దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు.

## తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి

- మధ్యాహ్నం 1.04 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- అధికార యంత్రాంగానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దిశా నిర్దేశం
- తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం
- ఎల్‌బీ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు : డీజీపీ
- సిఎల్‌పి నేత ఎన్నికపై గవర్నర్‌కు లేఖ అందజేత

7వ తేదీన గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మధ్యాహ్నం 1.04 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ఆయన ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసేందుకు రంగం సిద్ధమైంది. వాస్తవానికి తొలుత నిర్ణయించిన ప్రకారం గురువారం ఉదయం 10.28 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. అయితే షెడ్యూల్ మధ్యాహ్నానికి మారుస్తున్నట్టు ప్రకటన వెలువడింది. ఢిల్లీ నుంచి మరియు వివిధ రాష్ట్రాల నుంచి సైతం కాంగ్రెస్ అగ్ర నేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు, టిపిసిసి అధ్యక్షులు, సీనియర్ నేతలు కూడా పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు ప్రమాణస్వీకార మహోత్సవానికి విచ్చేస్తున్నారు. ఫలితంగానే ప్రమాణ స్వీకార సమయాన్ని మధ్యాహ్నానికి మార్చినట్టు సమాచారం.

వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బాబుతో పవన్ కల్యాణ్ కీలక భేటీ

- హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్
- పలు అంశాలపై చర్చించిన ఇరువురు నేతలు
- ఉమ్మడి మేనిఫెస్టోపై ప్రధానంగా చర్చించినట్టు సమాచారం



2లో

టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో ఆయన్ను పవన్ కలిశారు.

## అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టండి
- ప్రతి అడుగులోనూ రైతుకు అండగా నిలవాలి
- తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ సమీక్ష



2లో

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుఫాన్ ప్రభావం, చేపడుతున్న సహాయచర్యలపై అధికారులు సీఎం జగన్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం తుఫాన్ బలహీనపడి అల్పపీడనంగా మారింది. తుఫాన్ వల్ల వర్షాలు విస్తృతంగా పడ్డాయి. కలెక్టర్లు, సీనియర్ ఐఏఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా క్షేత్రస్థాయిలో చాలా బాగా పనిచేశారు.

## అంతా ఇంతే!




ఎంతైనా ఒకప్పుడు అందరూ టిడిపి వాళ్లే అటూ ఇటూ అయ్యారంతే

## ఏపీకి చేరుకున్న ఈసీ అధికారులు




7లో

- ఇప్పటికే పరిశీలకులు పలు నియోజకవర్గాల్లో సమీక్షలు
- ఓటర్ల జాబితా అవకతవకలపై పూర్తి స్థాయి పరిశీలన
- బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించట్లేదని దేశం ఆరోపణలు
- టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని ఆగ్రహం
- 7న ఢిల్లీకి వెళ్లనున్న టిడిపి అధినేత చంద్రబాబు

## ప్రమాణ స్వీకారానికి రండి

- ప్రజా ప్రభుత్వమిది
- మాది అభివృద్ధి పథం
- అండగా ఉండండి - ఆశీర్వదించండి
- ప్రజలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం
- తరలిరానున్న సోనియా, రాహుల్, సిద్దరామయ్య, మల్లికార్జున ఖర్గే, స్టాలిన్, సిద్దరామయ్య వేణుగోపాల్, మాణిక్ రావు టాక్రే, శివ కుమార్, వాయిలార్ రవి, దిగ్విజయ్ సింగ్ కుంతియా ప్రభృతులు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించి రాష్ట్రంలో పాలన పగ్గాలు చేపడుతోంది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేసింది. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే , కేసీ వేణుగోపాల్ తదితరులు రానున్నారు.



6లో

## టీఎస్‌లో ఓటు వేసిన వారు ఏపీలో వేయద్దంటున్నారు

- ఎన్నికల ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేసిన వైయస్సార్ సిపి నేతలు



7లో

తెలంగాణాలో ఓటు వేసిన వారిని తిరిగి ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేయకుండా చూడాలని కోరుతూ వినతిపత్రం అందించారు. మంత్రులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, జోగి రమేష్ , శాసనమండలిలో విప్ లేళ్ళ అప్పిరెడ్డి,పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి మీనాను కలిసి ఫిర్యాదు చేశారు.



# అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా తేదీలు 5,6,7 జనవరి 2024 శ్రీ రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజులు తెలిపారు. గవర్నర్ ని అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, మహాసభల ముఖ్య సమన్వ య కర్త కేశిరాజు రామప్రసాద్, సలహాదారు తాతా సాయిబాబా కలసి దిల్ ఖుష్ అతిథి గృహం, హైదరాబాద్ లో ప్రత్యేకంగా కలసి ఆహ్వానించినట్లు తెలిపారు. 5 జనవరి 2024 సాయంత్రం 5 గంటలకు జరిగే పూర్ణకుంభ పురస్కారాల ప్రధానోత్సవ సభకు వారు ముఖ్య అతి ధిగా విచ్చేసి ప్రాచీన రాజ, నేటి ప్రఖ్యాత సాహితీ, చలనచిత్ర,లలిత కళలకు సేవలందించిన లబ్ధ ప్రతిష్టులకు, పత్రికలకు, అంతర్జాతీయ, జాతీయ సాంస్కృతిక తెలుగు సంఘాలకు పూర్ణకుంభ కుంభ పురస్కారాలు ప్రదానం చేసి, వారి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డా.గజల్ శ్రీనివాస్ వెల్లడించారు.

# అధైర్యపడొద్దు...అండగా ఉంటాం

● యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టండి ● ప్రతి అడుగులోనూ రైతుకు అండగా నిలవాలి ● తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తుఫాన్ ప్రభావం, చేపడుతున్న సహాయచర్యలపై అధికారులు సీఎం జగన్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ వర్షాలు కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం తుఫాన్ బలహీనపడి అల్పపీడనంగా మారింది. తుఫాన్ వల్ల వర్షాలు విస్తృతంగా పడ్డాయి. కలెక్టర్లు, సీనియర్ ఐఏఎస్ అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా క్షేత్రస్థాయిలో చాలా బాగా పనిచేశారు. బాధితులకు సకాలంలోసాయం అందించాలి. పది రూపాయలు ఎక్కవ ఖర్చు అయినా బాధితులకు మంచి సహాయం అందాలి. బాధితులకు చేసే సాయంలో లోటు రాకూడదు. వర్షాల వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి రూ.10వేలు ఇవ్వాలి. క్యాంపుల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సందర్భంలోనూ వారికి అవసరం అయిన సాయం చేయాలి. పొలాల్లో నీటిని త్వరితగతిన తొలగించాలి. పంటపొలాల్లో ఉన్న వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ తెలిపారు.

***యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టండి :*** పంటల రక్షణ, పంటలకు పరిహారం అందించడం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్ని రకాలుగా రైతులకు అండగా ఉండాలి. 80 శాతం సబ్సిడీపై విత్తనాల సరఫరాకూ అన్ని రకాలుగా సిద్ధం కావాలి. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టండి. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రవాణా పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోవాలి. వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై దృష్టిసారించండి. అధికారులంతా బాగానే పనిచేస్తున్నారు. మేమందరం మీకు తోడుగా ఉన్నాం. ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉన్నాం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొండి. దురదృష్టవశాత్తూ విధి నిర్వహణలో ఉండగా చెట్టుకూలి కానిస్టేబుల్ చనిపోయాడు. ఆ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆ కుటుంబానికి రూ.30 లక్షలు సాయం అందిస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

***ఉద్యోగుల స్థైర్యం నిలబడేలా :*** గ్రామాల్లో ఉన్న వాలంటీర్ దగ్గర నుంచి, సచివాలయ సిబ్బంది మొదలుకుని, ప్రభుత్వంలో పై స్థాయిలో ఉన్న ఉద్యోగి వరకు ఎలాంటి ఇబ్బంది జరిగినా ప్రభుత్వం అన్ని రకాలుగా తోడుగా ఉంటుంది. వారిలో ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. వర్షాల వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి రూ.10వేలు ఇచ్చే విషయంలోనూ, వర్షాలు కారణంగా ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల వారిని క్యాంపులకు తీసుకొచ్చి వారిని చూసుకునే విషయంలోనూ, క్యాంపుల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్లున్న సందర్భంలోనూ వారికి ఇవ్వాల్సిన సహాయం వారికి ఇవ్వాలి. రేషన్ పంపిణీలో కూడా ఎలాంటి లోపం ఉండకూడదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

***పొలాల్లో నీటి తొలిగింపు అత్యంత ప్రాధాన్యాంశం :*** పంటపొలాల్లో ఉన్న వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టి పెట్టాలి. అన్ని రకాల మానవ వనరులను దీనిపై పెట్టండి. ధ్యాసంతా ఇక్కడే పెట్టాలి. ఇది అత్యంత ప్రాధాన్య అంశం. పంటల సంరక్షణకు ప్రతి ఆర్బీకే పరిధిలోనూ ఎస్ఓపీ ఇప్పటికే జారీ చేశారన్నారు. రైతులకు కచ్చితమైన భరోసా ఇవ్వండి. ప్రభుత్వం ప్రతి రైతుకు అండగా నిలబడుతుంది. వారు అధైర్య పడాల్సిన పనిలేదు. పంటల రక్షణ, పంటలకు పరిహారం అందించడం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్ని రకాలుగా రైతుకు ప్రతి అడుగులోనూ తోడుగా ప్రభుత్వం ఉంటుంది. 80శాతం సబ్సిడీపై విత్తనాల సరఫరాకూ అన్ని రకాలుగా సిద్ధం కావాలని కోరారు.

ఈ సమీక్షకు హోం,విపత్తు నిర్వహణశాఖ మంత్రి తానేటి వనిత, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కే వీ రాజేంద్రనాథ్ రెడ్డి, రెవెన్యూ, విపత్తు నిర్వహణశాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టీ కృష్ణబాబు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఏ.సూర్యకుమారి, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ జి వీరపాండియన్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ బి మహమ్మద్ దీవాన్, విపత్తు నిర్వహణశాఖ డైరెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చంద్రబాబుతో పవన్‌కల్యాణ్ భేటీ



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో ఆయన్ను పవన్ కలిశారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. టీడీపీ -జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై నవంబర్ 4న వీరిద్దరూ భేటీ అయ్యారు. తరచూ సమావేశమై పొత్తు ప్రక్రియ వేగవంతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గతంలో ఇరువురు నేతలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం మరోసారి చంద్రబాబు, పవన్ భేటీ జరిగింది.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి




అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : పంట నష్టపోయిన రైతాంగాన్నివెంటనే ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, ఉద్యానవన పంటల సాగుదారులకు వెంటనే ఆర్థిక సహకారం మంజూరు చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ అసైన్డ్ భూముల్లో సాగు చేసిన రైతాంగాన్ని కూడా ఆదుకోవాలని కోరారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆహారాధాన్యాలతో పాటు ఉద్యానవన పంటలతో సహా పలు వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అయితే భీమా చేసిన రైతాంగం ఎంతమంది, లేనివారు ఎంతమంది అనే గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వల్ల రైతాంగం ఆందోళన చెందే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయన్నారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయాలని దగ్గుబాటి పురంధరేశ్వరి డిమాండ్ చేశారు.

## తుఫానుపై ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా మిచాంగ్ తుఫాను ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్ట జరిగి రైతులు ఆందోళనలో ఉన్నా జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ ను వదలడం లేదని శాసనమండలి పక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. తుఫానుపై వారం నుంచే హెచ్చరికలు ఉన్నా అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, పునరావసంతో పాటు చివరకు మంచినీళ్లు కూడా సరఫరా చేయలేక చేతులెత్తేశారని, తుఫానుపై తూతూమంత్రంగా సమీక్ష చేసి జగన్ రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి. వ్యవసాయ శాఖ మంత్రిగాని, సాగునీటి శాఖ మంత్రిగాని ప్రజల, రైతుల గోడు కనీసం పట్టలేదు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.7వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారు. ముఖ్యంగా కోత దశలో ఉన్న వరి, కుప్పలపైన, ఆరబోసిన వరి తీవ్రంగా దెబ్బతింది. కోత కోసిన చోట వరి పనలు నీటిలో తేలియాడుతూ రైతులను కన్నీటిలో ముంచాయి. పొగాకు, పత్తి, మిర్చి, శనగ, అరటి, బొప్పాయి, మినుము, అపరాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 8 జిల్లాల్లో తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. ముంపు ప్రాంతాల్లో ఇంటికో భోజనం పొట్లం ఇచ్చి సరిపెట్టుకోమనడం జగన్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం. పలు చోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంలో నిర్లక్ష్యం చూపారు.

# తుపాను ప్రభావంతో కొనసాగుతున్న వర్షాలు

● పలు గ్రామాల్లో నీట మునిగిన వరి పంట ● తుని-నర్సీపట్నం ప్రధాన రహదారిపైకి వరద నీరు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా, కట్టలేరు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. తెలంగాణ నుంచి భారీగా నీరు చేరడంతో పల్లంపల్లి-దాములూరు గ్రామాల మధ్య కాజ్‌వే మీదుగా వరద ప్రవహిస్తోంది. వీరులపాడు-నందిగామ మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాల్లోంచి వరదనీరు వెళ్తోంది. దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కట్లేరు, పడమటి, ఎదుళ్ల, విప్ల, గుర్రవు, కొండవాగులు ఉద్ధృతంగా ఉన్నాయి. తెలంగాణ నుంచి వస్తున్న వరదతో కట్లేరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. గంపలగూడెం మండలం వినగడప వద్ద తాత్కాలిక వంతెన పైనుంచి వరదనీరు వెళ్తోంది. దీంతో గంపలగూడెం- విజయవాడ మార్గంలో రెండు జిల్లాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాకినాడ జిల్లా తుని, కోటనందూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. కోటనందూరు మండలం కాకరాపల్లి వద్ద బొండుగడ్డ వాగు పొంగి ప్రవహిస్తోంది. తుని-నర్సీపట్నం ప్రధాన రహదారిపైకి వరద చేరింది. దీంతో ఆ మార్గంలో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులు సైతం నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా ములగపూడి -బలరాంపురం మధ్య రోడ్డుపైకి భారీగా వరదనీరు చేరింది. రౌతులపూడి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నీటమునిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పరదానిపుట్టు వంతెనపై వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో సుమారు 50 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దేవీపట్నం మండలం ఇందుకూరుపేట వద్ద కొండవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గోకవరం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. అనకాపల్లి జిల్లా వడ్డాది వద్ద పెద్దేరుపై ఉన్న కాజ్‌వే పైనుంచి వరద ప్రవహిస్తోంది. నక్కపల్లి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. అక్కడ చేనేత కాలనీ నీటమునిగింది. ఎలమంచిలిలో వర్షానికి జగనన్న కాలనీలు ముంపునకు గురయ్యాయి.



ఏటికొప్పాక వద్ద వరాహ నది, సోమలింగపాలెం సమీపంలో శారదా నది ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పాయకరావుపేటలో అంబేద్కర్ కాలనీ నీటమునిగింది. ఏలూరు జిల్లా దెందులూరు మండలం పోతునూరులో కురిసిన భారీ వర్షానికి పంటలు నీటమునిగాయి. పొలాల్లో ధాన్యం రాశులు తడిసిపోయాయి. తడవకుండా ఉన్న ధాన్యాన్ని రైతులు ఇళ్లకు తరలించారు. కొవ్వలిలో ధాన్యం రాశుల చుట్టూ వరదనీరు చేరడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సత్యనారాయణపురంలో వరికుప్పలు నీటమునిగాయి. బాపట్ల జిల్లా చినగంజాం, మార్టూరు, యద్దనపూడి మండలాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పర్చూరు మండలంలో రెండు రోజులుగా సరఫరా లేదు. తుపాను దెబ్బకు నెల్లూరు డివిజన్ పరిధిలో 250కి.మీ, కావలి డివిజన్‌లో 170 కి.మీ మేర ఆర్‌అండ్‌బీ రహదార్లు దెబ్బతిన్నాయి. నెల్లూరు డివిజన్‌లో విద్యుత్ శాఖకు రూ.10కోట్ల మేర నష్టం వాటిల్లింది. 4,500 విద్యుత్ స్తంభాలు విరిగిపడగా 1,081 ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేశారు.

## అంబేడ్కర్‌కు సీఎం జగన్ నివాళులు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు తానేటి వనిత, మేరుగ నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. ఏ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని సీఎం జగన్ అన్నారు. సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి నేడు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ మన ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి అహర్నిశలూ కృషి చేస్తోంది.

## విద్యుత్తు సరఫరా త్వరితగతిన పునరుద్ధరిస్తున్నాం

విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ : తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ పునర్నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తున్నామని ఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే ఎక్కువ నష్టం సంభవించిన నెల్లూరు జిల్లాకు ఏపిఎస్పిడిసిఎల్ కు సహకరించేందుకు మంగళవారం తరలి వెళ్లిన ఆయన గూడూరు తదితర ప్రాంతాల్లోని సిబ్బందితో సమీక్షలు నిర్వహించి, తిప్పగుంటపాలెం, చెందోడు, కోట, వెనుగుంటపాలెం, మామిడికాలువ తదితర ప్రాంతాల్లో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి విద్యుత్ సరఫరా పునరుద్దరణకు అవసరమైన సూచనలనిస్తున్నారు. అదేవిధంగా ఈపిడిసీఎల్ పరిధిలోని రాజమండ్రి, ఏలూరు, విజయనగరం సర్కిళ్ల అధికారులతో ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ విద్యుత్తు సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేందుకు అవసరమైన ఆదేశాలిస్తున్నారు.

# చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

● ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ ● ఉచిత ఇసుక కేసులోనూ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు ● రెండు పిటిషన్లపై విచారణ 12కు వాయిదా



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంబంధించిన బెయిల్ పిటిషన్లపై విచారణను రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. అలాగే ఉచిత ఇసుక కేసులోనూ చంద్రబాబు పిటిషన్‌పై విచారణను డిసెంబర్ 12వ తేదీకే వాయిదా వేసింది. ఈ కేసులోనూ ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.

***ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా***

ఉచిత ఇసుక కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. గత ప్రభుత్వ హయాంలోని ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేశారు. నవంబర్ 30న విచారణ జరగ్గా చంద్రబాబు తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆ వాదనలు విన్న ధర్మాసనం తాము తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు చంద్రబాబు విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీని ఆదేశించింది. సీఐడీ తరఫున వాదనలు వినిపించేందుకు అడ్వొకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ సమయం కోరడంతో విచారణను డిసెంబర్ 6కు వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌పై తదుపరి విచారణను డిసెంబర్ 12కు వాయిదా వేసింది.

***విశాఖకు కార్యాలయాలను తరలించే జీవో పై హైకోర్టులో విచారణ***

విశాఖలో కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరవున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ వాదనలు వినిపించారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) వేయాల్సిన అంశాన్ని రిట్ పిటిషన్‌గా దాఖలు చేశారు. అందువల్ల పిటిషన్‌కు విచారణ అర్హత లేదు. ఇది ఫోరమ్ షాపింగ్ కిందకు వస్తుందని ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు జీవోల అమలు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్లు న్యాయస్థానాన్ని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్‌పై తదుపరి విచారణను డిసెంబర్ 8వ తేదీకి వాయిదా వేసింది.

## తుఫాను సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మిచాంగ్ తుఫాన్ సహాయక చర్యల్లో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఇబ్బందులు పట్టించుకునే నాథుడే లేడని తెలుగుదేశం నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితులకు వసతి, భోజనం ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఎందుకన్నారు. హుద్ హుద్ లాంటి మహాప్రళయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్ హుద్, తితిలీ తుపాను వల్ల బాధితులకు నాటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పరిహారాన్ని జగన్ సర్కార్ తగ్గించడం దుర్మార్గమన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించే తీరిక లేని సీఎం జగన్ తాడేపల్లిలో పబ్జి ఆడుకుంటున్నారని దేవినేని ఉమ ఎద్దేవా చేశారు.

## భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విజయవాడ ప్రకాశం బ్యారేజికు భారీగా వరద నీరు చేరింది. 12 అడుగుల గరిష్ఠ నీటి మట్టం దాటి నీరు ప్రవహిస్తోంది. దీంతో అధికారులు పది గేట్లు అడుగు మేర ఎత్తి 5,960 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజికు వరదనీరు చేరుతోంది. తుఫాన్ ప్రభావంతో ఆంధ్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటికి తోడు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగులు, వంకలు, పొంగిపొర్లుతున్నాయి. దీంతో కృష్ణ నది పై విజయవాడ వద్ద ఉన్న ప్రకాశం బ్యారేజీ కి వరద తాకిడి భారీగా పెరిగింది. బ్యారేజీ నిల్వ సామర్థ్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు ఉండడంతో అధికారులు గేట్లను ఎత్తి మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నాలుగు గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 6667 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లో2908 క్యూసెక్కులుగా ఉండగా అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులు గా ఉంది. ఇటీవల జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కుడి అలమ కాలువకు సాగునీటి విడుదలను అధికారులు నిల నిలువుదల చేశారు. బిరబిరా పారుతున్న కృష్ణమ్మ సాగరే ఒడిలో కలిసేందుకు పరుగులు తీస్తోంది. బ్యారేజి నుండి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో నదీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.



## తమిళిసైతో కాంగ్రెస్ నేతల భేటీ : సీఎల్పీ నేతగా ఎన్నికైన లేఖ గవర్నర్‌కు అందజేత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ను కాంగ్రెస్ నేతలు బుధవారం రాజ్ భవన్ లో కలిశారు. సీఎల్పీ నేతగా రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న లేఖను గవర్నర్ కార్యదర్శికి వారు అందించారు. రేవంత్ రెడ్డిని సీఎల్పీ నేతగా ఎన్నుకున్నట్టుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన సంతకాలతో కూడిన లేఖను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కు అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని గవర్నర్ ను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కోరింది. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేందుకు ముందుగా శాసనసభపక్ష నేతగా ఎవరిని ఎన్నుకున్నారనే విషయమై లేఖ అందించాల్సి ఉంటుంది. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ శాసనసభపక్ష నేతగా ఎన్నుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు ఈ లేఖ ద్వారా గవర్నర్‌కు తెలిపారు. రేవంత్ రెడ్డితో ముఖ్యమంత్రిగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించనున్నారు. ఉదయం 10:28 గంటలకు రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలని భావించిన విషయాన్ని వారు గవర్నర్ వద్ద ప్రస్తావించారు. అయితే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. దీంతో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1:04 గంటలకు వివిధ పార్టీల ప్రముఖులు, మరియు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# నేడే పట్టాభిషేకం

● తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ● ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం ● అధికార యంత్రాంగానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దిశా నిర్దేశం ● లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆదేశం ● ఎల్బీ స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు : డీజీపీ ● సిఎల్‌పి నేత ఎన్నికపై గవర్నర్‌కు లేఖ అందజేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఈ నెల 7వ తేదీన గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ .రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మధ్యాహ్నం 1.04 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ఆయన ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసేందుకు రంగం సిద్ధమైంది. వాస్తవానికి తొలుత నిర్ణయించిన ప్రకారం గురువారం ఉదయం 10.28 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. అయితే షెడ్యూల్ మధ్యాహ్నం కి మారుస్తున్నట్టు ప్రకటన వెలువడింది. ఢిల్లీ నుంచి మరియు వివిధ రాష్ట్రాల నుంచి సైతం కాంగ్రెస్ అగ్ర నేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు, టిపిసిసి అధ్యక్షులు, సీనియర్ నేతలు కూడా పెద్ద ఎత్తున హైదరాబాద్ కు ప్రమాణస్వీకార మహోత్సవానికి విచ్చేస్తున్నారు. ఫలితంగానే ప్రమాణ స్వీకార సమయాన్ని మధ్యాహ్నం కి మార్చినట్టు సమాచారం. ఇప్పటికే బుధవారం ఢిల్లీలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ,పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ ,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తదితరులను కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకారానికి విచ్చేయాల్సిందిగా పార్టీ పెద్దలను కోరారు. దీంతో వారు కూడా పాజిటివ్ గా స్పందించారు. తనను ముఖ్యమంత్రి పదవికి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎంపిక చేసినందుకు పార్టీ పెద్దలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దిశా నిర్దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. మరోవైపు తెలంగాణ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయని రాష్ట్ర డీజీపీ రవి గుప్తా స్పష్టం చేశారు. ఎల్బీ స్టేడియంలో కొనసాగుతున్న ఏర్పాట్లను సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, సీపీ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం నేపథ్యంలో గురువారం ఎల్బీ స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. దాదాపు లక్ష మంది సభకు హాజరు కావొచ్చని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని తెలిపారు. ఎల్బీ స్టేడియంలో 30 వేల మందికి కూర్చొనే సౌకర్యం ఉందన్నారు. మిగతా జనం కోసం స్టేడియం బయట ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తామని డీజీపీ తెలిపారు.

ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్ శాంతికుమారి అధికార యంత్రంగానికి దిశా నిర్దేశం చేశారు.శానిటేషన్ ఏర్పాట్లను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇప్పుడు ప్రమాణ స్వీకారోత్సవ విషయంలో మార్పులు చేసినప్పటికీ, ప్రమాణస్వీకార వేదికలో మాత్రం ఎలాంటి మార్పులు లేవు. ఎల్బీ స్టేడియంలోనే ఆయన ప్రమాణస్వీకారం కార్యక్రమం జరుగనుంది.

ఉప ఎన్నికల్లో ఓడినా,సీనియర్లు ఫిర్యాదులు చేసినా, హైకమాండ్ ను ఎలా మేనేజ్ చేయాలో నాడు వైఎస్సార్ అమలు చేసిన ఫార్ములానే కొనసాగించారు. హైకమాండ్ తన మాట విశ్వసించేలా చేయటంలో సక్సెస్ అయ్యారు.2009 ఎన్నికల సమయంలోనూ నాడు వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ గెలువు బాధ్యత తనదేనని పార్టీ హైకమాండ్ కు అభయం ఇచ్చారు. పొత్తుల విషయంలో ససేమిరా అన్న వైఎస్సార్ తాను సూచించిన వాళ్లకు సీట్లు ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ మాట పైన సోనియా నమ్మకం పెట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో మహా కూటమి, ప్రజారాజ్యంతో తలపడిన వైఎస్సార్ కాంగ్రెస్ ను తిరిగి అధికారంలోకి తెచ్చారు. అదే సమయంలో కేంద్రంలో రెండో సారి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుకు కీలకమైన 34 సీట్లను గెలిపించారు. అప్పటికే ప్రజాదర్బార్, పేదలకు దగ్గరయ్యే పథకాల అమలుతో హైకమాండ్ మెప్పు పొందారు. అదే సమయంలో పార్టీలో వ్యతిరేకించే నేతల సంబంధీకులకు కేబినెట్ లో అవకాశం కల్పించి వారిని సైతం కంట్రోల్ చేసారు.ఇప్పుడు రేవంత్ అచ్చం వైఎస్ తరహాలోనే ముందుకు వెళ్తున్నారు. తాజా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యత తనదేనని నమ్మించారు. ఇప్పుడు గ్యారంటీ పథకాల అమలు పైన హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు మెజార్టీ సీట్లు తెప్పించే బాధ్యత తదనేని రేవంత్ పార్టీ ప్రమాణ స్వీకారానికి కొన్ని గంటల ముందు హైకమాండ్ కు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలవటంతో పార్లమెంట్ సీట్లు కీలకంగా భావించే కాంగ్రెస్ హైకమాండ్ మరో ఆలోచన లేకుండా రేవంత్ కు సీఎం పదవి కట్టబెట్టింది. ఇప్పుడు పాలనా విష యంలో రేవంత్ ఏ విధంగా సక్సెస్ అవుతారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

### తమిళిసైతో కాంగ్రెస్ నేతల భేటీ

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ను కాంగ్రెస్ నేతలు కలిశారు. సీఎల్పీ నేతగా రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న లేఖను గవర్నర్ కు అందించారు. రేవంత్ రెడ్డిని సీఎల్పీ నేతగా ఎన్నుకున్నట్టుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన సంతకాలతో కూడిన లేఖను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కు అందించారు.ఈ నెల 4వ తేదీన కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చిన విషయాన్ని గవర్నర్ కు కాంగ్రెస్ నేతలు వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని గవర్నర్ ను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కోరింది. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేందుకు ముందుగా శాసనసభపక్ష నేతగా ఎవరిని ఎన్నుకున్నారనే విషయమై లేఖ అందించాల్సి ఉంటుంది. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ శాసనసభపక్ష నేతగా ఎన్నుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు ఈ లేఖ ద్వారా గవర్నర్ కు తెలిపారు. రేవంత్ రెడ్డితో ముఖ్యమంత్రిగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించనున్నారు.ఉదయం 10:28 గంటలకు రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలని భావించిన విషయాన్ని వారు గవర్నర్ వద్ద ప్రస్తావించారు. అయితే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. దీంతో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1:04 గంటలకు వివిధ పార్టీల ప్రముఖులు, మరియు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### ప్రమాణ స్వీకారానికి ముందు మాట తీసుకున్న హైకమాండ్

కాబోయే తెలంగాణ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పార్టీలో చేరిన అనతి కాలంలోనే సీనియర్లను కాదని సీఎం పదవి దక్కించుకున్నారు. కాంగ్రెస్ లో చేరిన సమయం నుంచి రేవంత్ ప్రతీ అడుగు వ్యూహాత్మకంగా వేసారు. పార్టీ హైకమాండ్ ను మెప్పించేందుకు తొలి నుంచి ప్రయత్నించారు. ఇందుకు పూర్తిగా వైఎస్సార్ అమలు చేసిన ఫార్ములానే రేవంత్ కొనసాగించారు. అన్నింటా హైకమాండ్ కు అభయం ఇచ్చారు. అదే సక్సెస్ మంత్రగా మార్చుకున్నారు. వైఎస్సార్ తరువాత ఇప్పుడు కాంగ్రెస్ కు ఆదరణ ఉన్న నేత రేవంత్ కనిపిస్తున్నారు. తెలంగాణ ఇచ్చినా, రెండు రాష్ట్రాల్లోనూ నష్టపోయిన కాంగ్రెస్ పదేళ్ల తరువాత అధికారం దక్కించుకుంది. కాంగ్రెస్ లో చేరిన సమయం నుంచే ఢిల్లీ కేంద్రంగా సైలెంట్ ఆపరేషన్ అమలు చేసారు. అదే సీనియర్లు పోటీ పడ్డా,ఎందరు అడ్డు చెప్పినా టీపీసీసీ పదవి దక్కటానికి కారణం అయింది. ఆ పదవి ఇస్తే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత తనదేనని రేవంత్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ కు మింగుడపడని కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ,హైకమాండ్ ను ఆకట్టుకున్నారు.

---

## హామీల అమలుపై నజర్

● మహిళల ఉచిత బస్సు పథకం ● ప్రయాణానికి ఏర్పాట్లు
● కర్ణాటకకు టీఎస్ ఆర్టీసీ బృందం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఇప్పుడు చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటి. తాము అధి కారంలోకి వస్తే రాష్ట్రంలోని మహిళలకు ప్రయాణ సదు పాయం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వ డం జరిగింది. చెప్పిన విధంగానే మహిళల ఉచిత ప్రయాణంకు ఏర్పాట్లు చేస్తోంది కాంగ్రెస్. ఏయే కేటగిరీ బస్సుల్లో అమలు చేస్తే, ప్రభుత్వా నికి ఎంత భారం పడనుందనే విషయంలో టీఎస్ ఆర్టీసీ అధికారులు ఇప్పటికే లెక్కలు వేస్తున్నా రు.ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో అమలవు తోన్న ఈ పథకం వివరాలను పరిశీలించేందుకు నలుగురు ఆర్టీసీ అధికారుల బృందం రానున్న కొద్ది రోజుల్లో బెంగళూరుకు వెళ్లనున్నట్లు తెలిసింది. తెలంగాణలో వీలైనంత త్వరగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేసే అవకాశం ఉండటంతో సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే నివేదిక అందజేసేం దుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. కాగా, కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఈ పథ కంను అమలు లోకి తెచ్చింది.రోజుకు ఎంత మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిం చారనే లెక్క తేలడం కోసం కర్ణాటక లో జీరో టికెట్ విధానం ప్రవేశపెట్టారు. ఈ విధా నంలో మహిళ లకు రూ. సున్నా అని ఉండే జీరో టికెట్ ఇస్తారు. దీంతో రోజుకు ఎన్ని టికెట్లు జారీ అయ్యాయో నమోదు చేసి.. నెలవారీగా లెక్కి స్తారు. తెలంగాణలో కూడా అదే పద్ధతి ప్రవేశపె డతారా? మరో పద్ధతి అనుసరిస్తారా? అనేది తేలాల్సి ఉంది.ఇది ఇలావుంటే, తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం కూడా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించింది. అందుబాటు లోకి తెచ్చారు.తమిళనాడులో ప్రత్యేకంగా గులాబీ రంగు బస్సులను ఉపయోగిస్తున్నారు.

---

## ఇక పంచాయతీ సమరం

● కొత్త ఏడాదిలో ఎన్నికల సందడి ● సన్నాహాలు చేస్తున్న ఎన్నికల సంఘం ● రిజర్వేషన్లపై కసరత్తు ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణా రాష్ట్రంలో ఇటీవలే అత్యంత హోరాహోరీగా సాగిన ఎన్నికల పండుగ ముగిసింది. ఇప్పుడు మరో ఎన్నికల పండుగకు ముహూర్తం ఖరారయింది. నిన్న మొన్నటి దాకా కొనసాగిన అసెంబ్లీ ఎన్నికల హడావిడి నుండి ఇంకా రాజకీయ పార్టీలు ఊపిరి తీసుకోక ముందే మళ్లీ త్వరలో మరో ఎన్నికల నగారా మోగనుంది.తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం కుదురుకోక ముందే వెంటనే మళ్ళీ ఎన్నికలు రావడం ఆసక్తిగా మారనుంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే మరో ఎన్నికలు రాబోతున్నట్టు ఎన్నికల కమీషన్ తన చర్యల ద్వారా స్పష్టం చేసింది . రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయినట్టు పేర్కొంది.వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల కమీషన్. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 2019లో ఎన్నికలు జరిగాయి. గ్రామ పంచాయతీలలో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1 తో పూర్తి కానుంది. ఈ క్రమంలో సర్పంచ్,వార్డు మెంబర్ ల రిజర్వేషన్ లపై వివరాలు పంపాలని జిల్లా అధికారులను స్టేట్ ఎన్నికల కమీషన్ కోరింది.గ్రామ పంచాయతీల ఎన్నికలకు నగారా మోగించేందుకు అన్ని సన్నాహాలు మొదలు పెట్టినట్టు తాజా పరిణామాలతో స్పష్టం అవుతుంది. ఎన్నికల కమీషన్ సన్నాహాలు చేస్తున్న క్రమంలో రాజకీయ పార్టీలు కూడా సిద్ధం కావాల్సి ఉంది. మరి ఈ స్థానిక సంస్థల బరిలో అమీతుమీ తేల్చుకోవటం కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఎలా సిద్ధం అవుతాయి అనేది తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే తెలంగాణా రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకుంది . అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఓటమి పాలుకాగా ప్రతిపక్షానికి పరిమితమైంది. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టి తనదైన మార్క్ పాలన సాగించనుంది.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 15.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**MAHABOOBNAGAR DISTRICT - JEDCHERLA:** F20369, F24327, F24429, F24689, F24701, F24810, F24831, F24876, F24886, F25001, F25024, F25065, F25094, F25123, F25147, F25172, F25186, F25191, F25250, F25270, F25337, F25402, F25404, F25425, F25476, F25494, F25501, F25509, F25584, F25586, F25634, F25682, F25712, F25728, F25772, F25789, F25821, F25841, F25961, F26005, F26041, F26126, F27461, F27472. **MAHABOOBNAGAR:** F20920, F21017, F21041, F21143, F21144, F21156, F21165, F21169, F21187, F21219, F21226, F21269, F21294, F21297, F21310, F21352, F21366, F21445, F21460, F21470, F21491, F21493, F21592, F21623. **WANAPARTHY DISTRICT - PEBBAIR:** F2698, F2714, F2726, F2729, F2754, F2773, F2838, F2845, F2878, F2960, F2962. **WANAPARTHY-BUS STAND ROAD:** F5407, F5612, F5640, F5641, F5642, F5809, F5819, F5951, F5954, F6123.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 28.12.2023 ఉ.10.00 గం.లకు **MAHABOOBNAGAR:** Muthoot FinCorp Ltd., First Floor, Gokula Complex, H. No:7-5-113/5/B, Above Bank of India, Hyderabad Road, Opposite Padmavathi Colony Bus stop, Mahaboobnagar, Telangana - 509002. **PEBBAIR:** Muthoot FinCorp Ltd., First Floor, Door No.17-145,146, Near Subhas Chowk, Wanarpathy Road, Pebbair, Telangana - 509104. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్


---


# త్వరలో సింగరేణికి ఎన్నికలు

● దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ కవిత ● యువతకు ఉపాధి ఇచ్చాం ● యువ సారధ్యానికి అవకాశం ఇస్తాం ● నాయకత్వంలోను యువతకు 66 శాతం అవకాశాలు కల్పిస్తాం ● కారుణ్య నియామకాలను పునరుద్ధరించిన ఘతన కేసీఆర్‌దే ● టీబీజీకేఎస్ నేతల భేటిలో కవిత
● ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కింగర్ల మల్లయ్య బుధవారం నాడు హైదరాబాద్ లో కవిత ను కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణి కార్మికులు, ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్ లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు. జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామకాలకు గండి పడిందని అన్నారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాలబాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలువునిచ్చారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు.

### రేవంత్ రెడ్డికి అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఈనెల 7వ తేదీన గురువారం ప్రమాణ స్వీకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఓ. బి. సి సెల్ బాధ్యులు ప్రొఫెసర్ ప్రకాష్ సొనావనే శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ రంగాలలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో దూసుకుపోతున్న ఆశభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజానీకం బలంగా రాష్ట్రంలో మార్పును కోరుకున్నారని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాణిక్ రావు టాక్రే పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీచిందని చెప్పారు. రెండు వారాలకు పైగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు.


**fincare** Small Finance Bank | **బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన**

ఇది సాధారణ ప్రజలకు మరియు **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క కస్టమర్‌లకు, కింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుందని తెలియజేయడం. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహిస్తున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్‌లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ని/కొత్త లొకేషన్‌ను సందర్శించాలని కోరారు

మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది శాఖ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.**

**"Annexure-A"**

| న ం. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు కొరకు అమలు తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించ వలసిన నెం. |
|---|---|---|---|---|---|---|
| 1 | మహబూబాబాద్ - 10711 | తెలంగాణ | 13-01-2024 | డోర్ నెం. 6-2-1/1/1ఎ/1, 1వ అంతస్తు, సిపిఐ ఆఫీస్ దగ్గర, మహబూబాబాద్ తొర్రూర్ రోడ్, మహబూబాబాద్-506102 | డోర్ నెం. 6-3-35, 1వ అంతస్తు, అయ్యప్ప టవర్స్, యంఆర్ఓ ఆఫీస్ దగ్గర, మహబూబాబాద్, జిల్లా మహబూబాబాద్, హబూబాబాద్-506101 | 9030111786 9052694897 |

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 15.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**NAGARKURNOOL DISTRICT - KALWAKURTHY:** F5138, F5159, F5167, F5339, F5341, F5357, F5438, F5488, F5545, F5588, F5630, F5694, F5719, F5734, F5749, F5829. **NAGARKURNOOL:** F2741, F2774, F2906, F3004, F3006, F3009, F3017, F3018, F3057, F3063, F3122, F3125, F3129, F3148. **SANGAREDDY DISTRICT - NARAYANKHED:** F18074, F18180, F18346, F18632, F18645, F18668, F18681, F18689, F18761, F18784, F18895, F18951, F19055, F19116, F19273. **PATANCHERU:** F18891, F19452, F20065, F20244, GL/PTRU/119, GL/PTRU/183, GL/PTRU/240. **RAMACHANDRAPURAM-RRN COLONY(AP):** F13276, F13374, F13383, F13416, F13481, F13501, F13562, F13605, F13613, F13638, F13668, F13691, F13844, F14116, F14140, F14176, F14190, F5511. **RAMCHANDRAPURAM-ASHOK NAGAR:** F24966, F25157, F25219, F25258, F25339, F25373, F25378, F25471, F25649, F25714, F25715, F25724, F25725, F25824, F25896, F25911, F25946, F25961, F25973, F26050, F26078, F26159, F26200, F26205, F26216, F26225, F26309, F26337, F26346, F26371, F26377, F26419, F26420, F26422, F26570, F26579, F26589, F26592, F26644, F26681, F26704, F26766, F26768, F26770, F26775, F26874, F26887, F26912. **SADASIVPET: F16587, F16708, F16984, F17089, F17213, F17249, F17562, F17583,** F17629, F17675. **SANGAREDDY:** F13629, F16551, F19794, F20025, F20043, F20099, F20123, F20133, F20152, F20250, F20261, F20337, F20367, F20371, F20531, F20557, F20607, F20640, F20666, F20690, F20723, SGRD#318/T1-MG. **ZAHEERABAD:** F23260, F23598, F23919, F23964, F23965, F24495, F24499.


వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 28.12.2023 ఉ.10.00 గం.లకు **NAGARKURNOOL:** Muthoot FinCorp Ltd., First Floor, Door No 16/3, Yerragadda, Nallavelli Road, Nagarkurnool, Mahaboob Nagar District, Telangana - 509209. **SANGAREDDY:** Muthoot FinCorp Ltd., Ground Floor, Plot No-102, Road No-5, Vidyanagar (P O Pothireddypally), Opposite Electricity Board Office, Pothireddypally-Vill, Sangareddy Town, Telangana - 502295. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

1792లో డిసెంబర్ 7వ తేదీన భారతదేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, 17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణల ను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం. . అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఆరు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే.

## కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ

ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్ఠతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరి రక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మెుత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హెూంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం"అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికల పోకడలు





డా. యం. సురేష్ బాబు
9989988912


■ జనం నాడి పసిగట్టలేని వ్యూహ కర్తలు ■ అదే తీరుగా మారుతున్న పార్టీల వ్యవహారాలు
■ ఎవరికీ పట్టని జనం సమస్యలు ■ ప్రతి పార్టీకి అవసరమవుతున్న ఈవెంట్ మేనేజర్లు
■ వైరుధ్యాల మధ్య మనుషులు, సంస్థలు ■ అందుకే మనగలుగుతున్న బూర్జువా పార్టీలు

ఎన్నికల పోకడలను అధ్యయనం చేసే సామాజిక శాస్త్రవేత్తలను సెఫాలజిస్ట్ అంటారు. భారతదేశంలో 2014 నుండి వీరి ప్రాబల్యం పెరిగిపోయింది. దేశంలో ఇప్పుడు సెఫాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. కుక్క తోక ఆడించడం సహజం కానీ ఇప్పుడు తోకే కుక్కనాడిస్తుంది. ప్రధాన పార్టీలు వాటి ఊబిలో చిక్కుకొని వారి బలవంతపు చర్యలకు బానిసలయ్యారు. ఎన్నికలు ఈవెంట్ల లా తయారయ్యాయి. సమాజంలో పెద్ద వ్యక్తులు తమ ఇళ్లల్లో చేసే శుభ కార్యక్రమాలు ఈవెంట్ మేనేజరులు చూసుకుంటుంటారు. ఉదాహరణకు కొడుకు పెళ్లి చేయాలంటే ఎంత డబ్బు ఖర్చు చేయాలి, ఎంత మందిని పిలవాలి? ఎన్ని రోజులు జరపాలి ? రిసిప్షన్ ఎక్కడ జరగాలి? పెళ్లి ఎక్కడ జరపాలి? ఎవరిని పిలవాలి? ప్రతి పనికి ఒక ఈవెంట్ మేనేజర్ ఉంటారు. ఇప్పుడు ఎన్నికలు కూడా అలాగే తయారయ్యాయి. డబ్బు ఎంత ఖర్చయినా పర్వాలేదు, పార్టీ ఏదైనా పర్వాలేదు, గెలుపే ప్రధానంగా ఎన్నికల్లో పాల్గొనాలి. ఉపఎన్నికలు ఎప్పుడు? రాష్ట్రాల శాసనసభ ఎన్నికలెప్పుడు? సాధారణ ఎన్నికలెప్పుడు? జమిలీ ఎన్నికలుంటాయా ? స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు ? విడతల వారీగా ఎక్కడెక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి ? స్టార్ కాంపైనర్లు ఎవరు? వారి బలాలు బలహీనతలేంటి ? పొత్తు ఎవరితో ? అసెంబ్లీని ముందే రద్దుచేసి ఎన్నికలకు వెళ్తారా ? ఇలాంటి చెత్త విషయాలు పైన చర్చ జరుగుతుంది తప్ప ప్రజలకు ఏమి మేలు జరుగుతుంది అనే అంశాల పట్ల ఫోకస్ ఉండట్లేదు. కాంగ్రెస్ బిజెపికి ప్రత్యామ్నాయ కూటమి కోసం ఇండియా కూటమి ఏర్పాటు చేసుకుంది. ఇండియా కూటమి ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. మతోన్మాద ఫాసిజంకు వ్యతిరేకంగా ఐక్య కూటమి అవసరమని దళిత బహుజన పార్టీలు, సంఘాలు భావించడంలేదు. దేశంలో భావస్వరూప్యత ఉన్న పార్టీలు ఏకం కాలేక పోవడం, వామపక్ష పార్టీలు క్యాడర్ ను తయారు చేసుకోలేక పోవడం, దళిత బహుజన సంస్థలు పార్టీలు ముక్కలు చెక్కలై ఐక్యత లేక ఎవరికి తోచినట్టు వారు వ్యవహరించడం జరుగుతున్నది. ఒక్క కులంలోనే దాదాపు పదికి తక్కువ కాకుండా గ్రూపులు, నాది నిజమైన గ్రూపు అంటే నాదే నిజమైనది అని వైరుధ్యాల మధ్య మనుషులు, సంస్థలు ఉన్నప్పుడు బూర్జువా పార్టీలు చాల కాలం పాటు మనగలుగుతున్నాయి. వీళ్ళ ఏడుపే వీరి ఎదుగుదలకు కారణం అవుతున్నది. బహుజనులకు రాజ్యాధికారం పేరుతో మాక్ అసెంబ్లీని నిర్వహించుకొని డ్రామా కంపెనీలాగా పగటి వేషగాళ్ళ లాగా మిగిలిపోతున్నారు తప్ప సమకాలీన విషయాలపట్ల, ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న నల్ల చట్టాల పట్ల నిరసనలు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం, రవాణా రంగం మార్కెట్ రంగం ఛిద్రం చేయడం, ఎవరికీ ఉపయోగపడని ఆత్మ నిర్భర్ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన, సంచయని యోజన లాంటి పథకాల పట్ల, సమాన విద్యావకాశాలు లేని నూతన విద్య విధానం పట్ల, కరువు, ఉపాధి, సామజిక సమగ్రత, సమానత్వం, హక్కుల పట్ల, ధరల స్థిరీకరణ, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదల, ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేయడం లాంటి విషయాలపట్ల సంస్థలు కానీ పార్టీలు కానీ ఐక్య ఉద్యమాలు చేయలేకపోవడంతో కుహనా మేధావులు, భజంత్రీలు మోడీకి తిరుగులేదు అని ప్రసార మాధ్యమాల ద్వారా ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం జరుగుతున్నది. ప్రజల జీవన స్థితిగతులు పది సంవత్సరాల కిందట ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉంది అని బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధి ఉద్యోగ కల్పన ఎండమావిగా మారింది. చదువుకున్న చదువుకు మంచి కొలువు వస్తుందని భరోసా లేదు. సమాజంలో అనిశ్చితి పరిస్థితిని అదుపు చేయలేక ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. ప్రజలు కూడా నిరాశ నిస్పృహలకు లోనై కర్మ సిద్ధాంతాన్ని అలవరచు కుంటున్నారు. విజ్ఞానం కంటే ఎక్కువగా అజ్ఞానాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారు ఈ అపర మేధావులు. పంట నష్టం, ఇన్పుట్ సబ్సిడీ, కనీస మద్దతు ధర, ధరల స్థిరీకరణ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం లాంటి విషయాలపై వ్యతిరేకత జాతీయ పనికి ఆహార పథకంలో క్షిణత, కార్మికుల హక్కులను కాలరాసే నూతన చట్టాలు, జీఎస్టీ, డిమోనిటైజేషన్, సిఏఏ లాంటి చట్టాలు తెచ్చి తమ క్రూరత్వాన్ని చాటుకున్న ప్రభుత్వాలను ప్రజలు ఎండగట్టాలి. దేశంలో సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొనడం సహజమే. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో కొన్ని సర్వేలు హల్‌చల్ చేస్తుంటాయి. దేశంలో తొంభై తొమ్మిది శాతం మందికి సెఫాలజిస్టులు ఏమి పనిచేస్తారు అని తెలియదు. సెఫాలజిస్టులు ఇప్పుడు రాజకీయ ప్రకటనలు ఇవ్వడం, పార్టీలతో డబ్బు తీసుకొని ఏ రోటి కాడ ఆ మాట మాట్లాడటం జరుగుతుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడడానికి పార్టీలు ఏమి చేస్తున్నాయి అనే విశ్లేషణ ఉండదు. కేవలం గెలుపు గుర్రాలను గుర్తించడం, డబ్బు ఎలా ఖర్చు పెట్టడం, అపాత్ర దానాలకు ఎలా శ్రీకారం చుట్టి ప్రజలను ప్రభావితం చేయడమే ఈ సెఫాలజిస్టుల పని. రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను దేశాధిపతులను, పాలనలో నిర్ణయాధికార పాత్రను ఎవరు పోషించాలని సెఫాలజిస్టులు సూచిస్తున్నారంటే పరిస్థితి ఎంతకు దిగజారిందో అర్థమవుతుంది. సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్న సర్వేలు, టీవీ ఛానళ్లలో ప్రసారమవుతున్న విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపు కుంటున్నారు. దీనికి తోడు మీడియా గ్రూపులుగా రకాలుగా విడిపోయి ఏ ఎండకు ఆ గొడుగు చందంగా మారింది. వారసత్వపు రాజకీయాల గురించి ఒక పక్క మాట్లాడుతూ మరో ప్రక్క వారసత్వ రాజకీయాలను పెంచి పోషిస్తున్న పార్టీలను చూస్తుంటే ఆచారం చెప్పిన హరిదాసు అదే కూటికి ఎగబడ్డ చందంగా మారింది. ఇప్పుడున్న సమకాలీన పరిస్థితులను నిశితంగా పరిశీలించి రాబోయే రోజులల్లో ప్రజాకంటక పార్టీలకు చరమగీతం పాడాలి. ఆలా కాకుండా దొంగ సర్వేలు, సెఫాలజిస్టుల మోసపూరిత ప్రకటనలు నమ్మి ఓటేస్తే జీవితాలను అంధకారంలోకి నెట్టినట్టే.

# పార్టీ పేరు మార్చడమే కొంప ముంచిందా?

■ ప్రగతి భవన్ వైపు ప్రజల్ని రానివ్వకపోవడం కూడా కారణమే ■ అతి విశ్వాసంతోనే 39 స్థానాలకు పరిమితం ■ సిటింగ్‌లకు సీటు ఇవ్వటం కూడా ఓటర్ల కోపానికి కారణం ■ అభ్యర్థుల వ్యతిరేకత బిఆర్ఎస్ ఓటమికి కారణమైందా? ■ చివరి నిమిసంలో తెలంగాణ సెంటిమెంట్ దూరం చేసుకున్న వైనం




తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ కొట్టాలని కేసీఆర్ భావించారు. కానీ అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి బోల్తా కొట్టింది రా బుల్ బుల్ పిట్ట అన్నట్లు హ్యాట్రిక్ ప్రయత్నాన్ని గండి కొట్టారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండు ఎన్నికల్లో సెంటిమెంట్ మాటలతో ఆకట్టుకున్న కేసీఆర్ ఈసారి మాత్రం ఆ ప్రయత్నంలో దెబ్బతిన్నారు. దారుణ పరాజయాన్ని మూటగట్టుకున్నారు. అయితే ఈ అపజయానికి మాత్రం ముమ్మాటికి కేసీఆర్ వైఖరే కారణం. అందుకే సెంటిమెంట్‌ను తనంతట తానుగా దూరం చేసుకోవడమే కాకుండా ఓవర్ కాన్ఫిడెన్స్ కూడా కేసీఆర్ ను చావుదెబ్బతీసిందని చెప్పాలి. అందుకే నేతలెవ్వరైనా గెలిచినా ఓడినా ఒకేలా ఉండాలి. లేదంటే జనాలకు చిరెత్తుకొస్తే రిజల్ట్ తెలంగాణలాగా ఉంటుందని దేశానికే ఓ బెస్ట్ గా ఎగ్జాంపుల్ దొరికింది. కాంగ్రెస్ గెలవడానికి అనేక కారణాలెన్నో. కేసీఆర్ పార్టీ ఓటమి పాలు కావడానికి కూడా అన్నే రీజన్స్ ఉన్నాయి. కేసీఆర్ స్వయంకృతాపరాధమే ఆయనను మూడోసారి ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేసిందనే చెప్పాలి. కేసీఆర్ తన బొమ్మను చూసి ఓటేస్తారనుకున్నారు. తెలంగాణ తెచ్చిన నేతగా తనకు తిరుగులేదనుకున్నారు. తనను తప్ప వేరే పార్టీని ఇక్కడ ఆదరించే అవకాశాలు లేవనే ఆయన గట్టిగా భావించారు. తెలంగాణ లో కాంగ్రెస్ పుంజుకోవడం కష్టమని భావించారు. ఆ పార్టీ కోలుకునే పరిస్థితి ఉండదని అంచనా వేసుకున్నారు. కాంగ్రెస్ నేతల్లో అనైక్యత తనకు ప్రతి చోటా కలసి వస్తుందని ఆయన వేసుకున్న అంచనాలు పూర్తిగా పటాపంచలయ్యాయి.

కారు.. సారు.. సర్కారు ఇది ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్ నేతలు చెప్పిన మాటలు. కానీ తెలంగాణ ప్రజలకు.. ఆ డైలగ్ తో పాటు.. ఆ కారు..ఆ సారు.. బోరు కొట్టేశారని ఎన్నికల తీర్పును చూస్తే తెలుస్తుంది. బీఆర్ఎస్ ఓటమికీ కేసీఆర్ అహంకారం ఓ కారణమైతే.. ఓవర్ కాన్ఫిడెన్స్ మరో కారణమే. తెలంగాణ ప్రజల తీర్పు ఇతర నాయకులకు ఓ గుణపాఠమనే చెప్పుకోవాలి. అధికారం నెత్తికెక్కితే దేవుడు కూడా కాపాడలేడు. చరిత్రలో ఎంతో మంది పోయారు. ఇవి అసెంబ్లీలో కేసీఆర్ అన్న మాటలు. పెద్దపెద్ద నేతలనే ప్రజలు చీల్చిచెండాడారు. కేసీఆర్ చెప్పినట్టే జరిగింది. కానీ అది ఆయనకే జరగడం ఇక్కడ గమనించాల్సిన విషయం. కళ్లు నెత్తికి ఎక్కితే కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే..! చాలా సందర్భాల్లో బీఆర్ఎస్ నేతలు ఈ మాట చెప్పారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. అదే ప్రజలు అదే కర్రు కాల్చి బీఆర్ఎస్ నేతలకు పెట్టారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలు చెబుతున్నదేంటి..? ప్రజల తీర్పును ఎలా అర్థం చేసుకోవాలి? తెలంగాణ ఉద్యమం జరిగిందే బానిస సంకెళ్లు తెంచే స్వేచ్ఛ కోసం.. మరి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ గా జీవించారా? ఆ స్వేచ్ఛ లేకే చరిత్రలో నిలిచిపోయే తీర్పు చెప్పారా..? అవును తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును చూస్తే ఇదే విషయం క్లియర్ గా అర్థమవుతుంది. ఎందుకంటే పదేళ్ల పాలనలో ఏనాడూ కూడా కేసీఆర్ ప్రజలతో మమేకమవలేదు. ఎంతసేపు ప్రగతిభవన్‌లో కూర్చోని ఓ రాజులా పాలించాడు తప్ప.. రాజ్యంలోని ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోలేకపోయారన్న విమర్శలు ఉన్నాయి. దాన్ని చెప్పే ప్రయత్నం చేసినవాళ్లను కూడా కేసీఆర్ దగ్గరకు రానివ్వలేదన్న ప్రచారం కూడా ఉంది. అందుకే ఇప్పుడీ దారుణ పరాజయం మూటగట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అహంకారాన్ని దించిన తెలంగాణ గడ్డగా మారోమారు తన చైతన్యాన్ని నిలుపుకుంది.

కేసీఆర్‌కు అహంకారం ఉందని ఆయనతో కలిసి పక్కకు తప్పుకున్న వాళ్లు చెబుతున్న మాట. దొర పోకడతో ఓ నియంతలాగా పాలిస్తున్నారని ఇన్నాళ్లూ ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. కానీ సమయం చూసి సరిగ్గా ఆ దొర పాలనకు.. చరమగీతం పాడి.. తాము బానిసలం కాదు.. చైతన్య ప్రతీకలమని నిరూపించారు. రాష్ట్ర ఏర్పాటు ముందువరకు కూడా తెలంగాణ అంటే కేసీఆర్... కేసీఆర్ అంటే తెలంగాణ అన్న రీతిలో పెనవేసుకుపోయింది బంధం. కానీ ఆ బంధాన్ని పదేళ్ల తర్వాత తెలంగాణ ప్రజలు వద్దనుకున్నారు. మీ పాలన నచ్చలేదని తెగేసి చెప్పారు. ఇక చాలు దొర అంటూ సెలవు అని ముఖం మీద చెప్పేశారు. నన్ను కాదని ఎవరిని ఎన్నుకుంటారులే అన్న కేసీఆర్ అహంకారం పై తెలంగాణ ప్రజలు దారుణంగా దెబ్బ కొట్టారు. ఈ ఓటమిని కేసీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారనే వాదన వినిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సాధారణం. కానీ.. బయట ప్రపంచానికి ముఖం చూపెట్టలేక ప్రగతి భవన్ నుంచి నేరుగా ఫామ్ హౌజ్ కు వెళ్లిపోవడాన్ని చాలా మంది ఎత్తిచూపుతున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ దారుణ ఓటమికి కారణం ఏంటో ఒక్క వాక్యంలో కాదు ఒక్క పదంలోనే చెప్పమంటే.. అహంకారం అని ఎవ్వరైనా చెబుతారు. తొమ్మిదేళ్లుగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబసభ్యులు అప్రతిహతంగా అధికారంలో ఉంటున్న నేపథ్యంలో తలకెక్కిన అహంకారం మాత్రమే వారి ఓటమికి దారితీసిందని అందరూ ఏకీభవిస్తారు. ఎన్ని రకాల ఇతర కారణాలు కనిపించినప్పటికీ.. అవన్నీ కూడా.. ఈ అసలు కారణం అహంకారం తో ముడిపడినవి మాత్రమే. ఈ నేపథ్యంలో అతిగా విర్రవీగి బీఆర్ఎస్ దారుణంగా ఓడిపోయిన తర్వాత కూడా.. కేసీఆర్ లోని అహంకారం మాత్రం ఇసుమంతైనా తగ్గినట్టుగా కనిపించడం లేదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. బీఆర్ఎస్ ఓడిపోయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు. ఫలితాలు ఈ స్థాయిలో వెల్లడైన తర్వాత చేసి తీరాల్సిందే. తప్పదు గనుక రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను.. ఒక ప్రత్యేక దూత ద్వారా గవర్నరుకు పంపించారు. సాధారణంగా ఓడిపోయిన ముఖ్యమంత్రి గవర్నరును స్వయంగా కలిసి రాజీనామా లేఖ సమర్పించడం సాంప్రదాయం. అయితే కొత్త ప్రభుత్వం పదవీ స్వీకార ప్రమాణం చేసేవరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిందిగా గవర్నరు కోరడం కూడా సహజం. కానీ.. ఓడిపోయినా సరే.. తనలో అహంకారం ఇసుమంతైనా తగ్గలేదని నిరూపించుకుంటున్నట్టుగా.. కేసీఆర్ రాజ్ భవన్ గడప తొక్కలేదని జనం అనుకుంటున్నారు. అందుకే చింతచచ్చినా పులుపు చావలేదని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గత రెండు ఎన్నికల్లో తన మాటల గారడీతో తెలంగాణలో గెలుపొందగలిగారు. ఈసారి మాత్రం ప్రజలు అందుకు అంగీకరించలేదు. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చు కొని కేసీఆర్ పేరు బంధాన్ని తెంచుకోగా కేసీఆర్ పదవి బంధాన్ని ఇప్పుడు ప్రజలు తెంచేసారు. కేసీఆర్ పెద్ద స్ట్రాటజిస్టు వ్యూహాలు రచించడంలో ఆయనను మించిన వారు లేరు. ఇవన్నీ ఎన్నికలకు ముందు వరకూ ఉన్న మాటలు. పోలింగ్ తేదీనైనా గ్రౌండ్‌ను తనకు అనుకూలంగా మార్చుకోగలరన్న సత్తా ఉందన్నది గులాబీ పార్టీకి చెందిన కార్యకర్తల ధైర్యం. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ కు ఎన్నికలు పెద్ద కష్టం కాదని వాళ్లు భావిస్తూ వచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు ఇక్కడ నాయకత్వం లేమి కూడా తమకు కలసి వచ్చే అంశంగా కేసీఆర్ సైతం భావిస్తూ వచ్చారు.

అంతే కాకుండా తనకు ఎదురు లేదనే ఆయన భావించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి తాను మూడో సారి బయటపడతానని వేసుకున్న అంచనాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ఆయనకు మూడోసారి ఓటమిని తెచ్చి పెట్టాయి. గెలిస్తే కేసీఆర్ అంతా తానేనంటూ ఎంతగా క్రెడిట్‌ను సొంతం చేసుకుంటారో.. ఓటమిని కూడా ఆయన ఖాతాలో వేయాల్సిందే. ఇక్కడ మనం ఓ విషయాన్ని గమనించాలి. తెలంగాణ ప్రజలకు.. కారు పార్టీ అంటే బోరు కొట్టి కూడా ఉండవచ్చు. గత పదేళ్ల నుంచి ఎక్కడైనా.. దేనికైనా ఆ నలుగురే కనపడటం కూడా ఆ పార్టీకి నష్టం తెచ్చి పెట్టింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ రావులు మాత్రమే హైలెట్ కావడం మిగిలిన వాళ్లు కేవలం బొమ్మలుగా మారడాన్ని కూడా ప్రజలు జీర్ణించుకోలేకపోయారని చెప్పాలి. చూసే వాళ్లకు పక్కా ఫ్యామిలీ ఫంక్షన్ లా పదేళ్లను కేసీఆర్ నడిపారు. ప్రగతి భవన్ ను దాటి రాకపోవడం, ఎన్ని విపత్తులు జరిగినా ప్రజల వద్దకు రాకపోవడం, ప్రజలను ప్రగతిభవన్ దరిదాపుల్లోకి రానివ్వకుండా అడ్డుకట్ట వేయడం కూడా ఓటమికి గల కారణాలుగా చెప్పవచ్చు.

# నిఖార్సైన పోరాట యోధుడు సి.యం రేవంత్

కృషి,పట్టుదల,అంకిత భావం వుంటే ఏది అయినా సాధించ వచ్చు అని చెప్పవచ్చు.అందుకు ప్రత్యక్ష ఉదాహరణ.పట్టు వదలని విక్రమార్కుడిలా ఎన్నో పరాజయాలు కల్గిన లెక్క చేయక ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడడంలో వీరు నేర్పరి. ఎందో మంది పార్టీ ను వీడిన జంక లేదు.మాటల ఛాక చక్యమే విజయం సాధించడం లో కీలక మలుపు తిప్పిన విషయం తెలిసిందే .వీరీ ప్రసంగాలు జనాలను ఉర్రూతూగించాయి. గుక్క తిప్పుకోకుండా మాట్లాడడం లో వీరికి సాటి లేరెవ్వరు. వీరే తెలంగాణ నూతన రెండవ ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి.మారు మూల పల్లెలో పుట్టి తాను ఎదో ఒక రోజు సి. యంని కాక పోతానా అని కల కని ఆ కలను సాకారం చేసుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి. రాజకీయాలు అంటే వారికి ఎనలేని పిచ్చి.మక్కువ.తొలుత స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధించిన తర్వాత అంచలంచెలుగా ఎదిగి కేవలం తక్కువ సమయంలో నే తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా పదవీ స్వీకారం చేస్తున్న వీరి జీవిత చరిత్ర ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం 2017 లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. 2018 లో కొడంగల్ నుండి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 2019 ఎన్నికల లో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2021 జూన్ 26 న తెలంగాణ రాష్ట్ర పి.సి.సి అధ్యక్షులు అయ్యారు. అప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల లో తన దైన శైలిలో ప్రజలను కలుస్తూ ప్రజా వ్యతిరేక విధానాల మీదఅయన అలుపెరుగని పోరాట పటిమ ను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టకున్నారు. అధికార పార్టీ నీ గద్దె దించడమే లక్ష్యం గా పని చేశారు. ప్రజలను ఆకట్టుకునే శక్తి వీరిలో అధికం గా వుంది. లక్షలాది మంది ప్రజలు వున్న సందర్భాను సారం ప్రసంగం విన సొంపుగా మాట్లాడే అంశం ను ప్రజల హృదయాల్లో కి వెళ్లేలా మాట్లాడడం లో వీరు దిట్ట. ఎవరయినా సరే వీరి ప్రసంగం కి ఫిదా కావాల్సిందే. శబాష్ అనవలసిందే. వీరి అనర్గమైన ప్రసంగాలే కాంగ్రెస్ పార్టీ కి బారీ విజయం కి దోహదం చేశాయి. సుమారు 80 కి పైగా కాంగ్రెస్ పార్టీ భహిరంగ సభలు, రోడ్ షో లు, కార్నర్ మీటింగులు, అగ్రనేతలు రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున కర్గే, సిద్ధ రామయ్య, డి.కే.శివ కుమార్ లాంటి అగ్ర నేతలను రాష్ట్రానికి రప్పించి వారిచే అనేక సభలలో ప్రసంగింప చేశారు. కాంగ్రెస్స్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీమ్ లను విస్తృతం గా ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి సభ అంటే ప్రజలు తప్పక వెళ్లేలా చేశారు. చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వరకు రేవంత్ రెడ్డి ప్రసంగాలు ప్రత్యక్షం గా టి.వి లలో, వివిధ ఛానళ్లలో చూసేలా చేశారు. కాంగ్రెస్స్ పార్టీ అంటేనే గ్రూప్ తగాదాలు, అలకలు, బుజ్జ గింపులు. వీనికి చరమ గీతం పాడి సీనియర్ నేతలను కూడా తాను చెప్పినట్లు వినేలా చేశారు. అందరినీ ఏక తాటి మీదకు తెచ్చారు. చివరకు కాంగ్రెస్స్ పార్టీ కి 64 సీట్లు వచ్చిన తర్వాత సి. యల్. పి నాయకుడి ఎంపికెలో రెండు రోజుల పాటు సమయం పట్టింది. అందరూ శాసన సభ్యులు వీరికి అనుకూలంగా వున్నా వీరికి ముఖ్య మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డు పడ్డా చివరకు జాతీయ స్థాయి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మొత్తం రేవంత్ రెడ్డి సి.యం అని ప్రకటించింది. చిన్న వయస్సులోనే సి.యం అయిన అరుదైన రికార్డు ను సొంతం చేసుకుంటున్నారు. ఆరు గ్యారంటీ స్కీమ్ లు మహా లక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, రైతు బరోసా, చేయూత లను పకట్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రజానీకం కోరుతూ వున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల యొక్క సమస్యలు పరిష్కరించే బాధ్యత కొత్త ప్రభుత్వం మీద వుంది. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందంజలో నిలిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పరచిన అంశాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రజానీకం కోరుతూ వుంది.


కామిడి సతీష్ రెడ్డి 9848445134.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 358 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 83 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3.60 శాతం లాభపడ్డ విప్రో షేరు విలువ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభాల జోరు కొనసాగుతోంది. బుధవారం కూడా మార్కెట్లు లాభాలను మూట కట్టుకున్నాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గుతాయనే సంకేతాలు, చమురు ధరల్లో స్థిరీకరణ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. దీనితో, బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి 69,654కు చేరుకుంది. నిఫ్టీ 83 పాయింట్లు పెరిగి 20,938 వద్ద స్థిరపడింది.
బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : విప్రో (3.60%), ఐటీసీ (2.51%), ఎల్ అండ్ టీ (2.31%), టీసీఎస్ (2.08%), టాటా మోటార్స్ (1.99%).
టాప్ లూజర్స్ : ఎన్టీపీసీ (-1.52%), యాక్సిస్ బ్యాంక్ (-1.05%), అల్ట్రాటెక్ సిమెంట్ (-1.04%), ఐసీఐసీఐ బ్యాంక్ (-1.01%), మారుతి (-0.87%).

# ఫెర్టీ9 సక్సెస్ క్రానికల్స్

హైదరాబాద్: పిల్లలను కనే వ్యక్తి యొక్క సామర్థ్యం, ముఖ్యంగా మహిళలకు, వయస్సు మీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజం లో అధిక వయసు ఉన్న మహిళలు కూడా గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్నారు. యుఎస్‌లో నివసిస్తున్న ఒక జంట, భార్య వయసు 39 సంవత్సరాలు, నాలుగు సార్లు ఐవిఎఫ్ ట్రీట్‌మెంట్ ఫెయిల్ అయి మా ఫెర్టీ9కి వచ్చారు. వారికి వివాహమై 11 సంవత్సరాలైంది, ఆమెకు అండాల సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున డోనార్ అండాలను తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. కానీ ఆ జంట తమ సొంత అండాలతోనే ప్రయత్నిస్తామని చెప్పారు. అందువలన దానికి తగినట్లుగా మేము ఒవేరియన్ స్టిమ్యులేషన్ , ఎంబ్రియో పూలింగ్, జన్యు పరీక్షచేసి మరొకసారి ఐ వి ఎఫ్ చికిత్స ప్రయత్నించడానికి నిర్ణయించటం జరిగింది. మొదటి సైకిల్‌లో ఒక పిండం ( ఎంబ్రియో), రెండవ సారి , మూడు పిండాలు వచ్చాయి . వాటికి జన్యు పరీక్ష చేయగా ఒక పిండం సాధారణమని తేలింది. వారికి సహజ చక్రాన్ని అనుసరించి, గర్భాశయపొర సిద్ధంగా ఉన్నప్పుడు పిండాన్ని పెట్టడం జరిగింది. ఆమె గర్భం దాల్చింది. ఇప్పుడు వారికి ఒక ఆరోగ్య కరమైన అందమైన ఆడ శిశువు జన్మించింది ఇటువంటి అనేకమంది సంతానలేమితో బాధ పడుతున్న జంటలకు ఆనందాన్ని ఇచ్చింది ఫెర్టి 9 హాస్పిటల్. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిది ఏదీ ఉండదు అనే దానికి ఉదాహరణగా నిలిచిన మరెన్నో జంటల కథలు వున్నాయి.

## పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్
# ఒక చారిత్రాత్మక మైలురాయి



న్యూఢిల్లీ : దేశంలోని అతిపెద్ద హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్, ఈరోజు తన సరసమైన హౌసింగ్ సెగ్మెంట్ రోష్నిలో ఒక ముఖ్యమైన మైలురాయిని ప్రకటించింది - ప్రారంభించిన ఒక సంవత్సరం లోపు ఛ1,000 కోట్ల రుణ పుస్తకాన్ని తాకింది. ఇల్లు కొనుగోలు, ప్లాట్ కొనుగోళ్లు, నిర్మాణం పునరుద్ధరణ మొదలైన వాటి కోసం 5-35 లక్షల వరకు తక్కువ టిక్కెట్-పరిమాణ రుణాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికపై కంపెనీ స్థిరమైన దృష్టిని ఈ విజయం సూచిస్తుంది.పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్, ఎండి సిఈఓ గిరీష్ కౌస్గి మాట్లాడుతూ, రోష్ని కింద ఒక సంవత్సరంలోనే 1,000 కోట్ల లోన్ బుక్ మైలురాయిని సాధించినందుకు మేము థ్రిల్‌గా, గర్విస్తున్నాము, ఇది వినియోగదారులు మాపై ఉంచిన నమ్మకం, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. పట్టణీకరణ వేగవంతమైన రేటు, పెరుగుతున్న యువ జనాభా, పెరుగుతున్న తలసరి ఆదాయం, మెట్రో నగరాల కంటే హౌసింగ్ యూనిట్ల అధిక డిమాండ్ కారణంగా దేశంలో సరసమైన గృహాలకు బలమైన డిమాండ్ ఉంది. మేము అందరికీ హౌసింగ్ అనే ప్రభుత్వ మిషన్తో జతకట్టాము అన్ని వర్గాల వ్యక్తుల ఇంటి యాజమాన్యం కలలను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నాము. అని అన్నారు.

## విత్తన పరిశ్రమలో
# పొజిషన్ పేపర్‌ను ఆవిష్కరించిన ఎకో



హైదరాబాద్ విత్తన పరిశ్రమలో నైతిక సరఫరా గొలుసు ప్రమాణాలపై దృష్టి సారించిన ప్రముఖ కన్సార్టియం, ఎనేబులింగ్ చైల్డ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫర్ సీడ్ కంపెనీస్, డీసెంట్ వర్క్ స్టాండర్డ్స్ పై తన కొత్త వెబ్‌సైట్, సమగ్ర పొజిషన్ పేపర్ను టి-హబ్లో ఆవిష్కరించింది. బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రాణి కుముదినికి పొజిషన్ పేపర్ ను గ్లోకల్ రీసెర్చ్ డైరెక్టర్, డీసెంట్ వర్క్ స్టాండర్డ్స్ కోసం పని చేస్తున్న ప్రఖ్యాత కార్యకర్త డా. దావులూరి వెంకటేశ్వర్లు పరిశ్రమ నాయకులతో కూడిన ఎకో మొత్తం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కలసి అందించారు. వివిధ విత్తన కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, మల్టీలేటరల్ సంస్థలు, ప్రభుత్వ, విద్యాసంస్థలకు చెందిన 100 మందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దావులూరి మాట్లాడుతూ, మానవ హక్కులను పరిరక్షించడం, గౌరవనీయమైన కార్యాలయ ప్రమాణాలను ప్రోత్సహించడం ద్వారా సుస్థిరమైన విత్తనోత్పత్తి సరఫరా గొలుసును నిర్ధారించడం ఎకో ప్రాథమిక లక్ష్యం. వివిధ వాటాదారులతో కలసి పని చేయడం ద్వారా అవగాహన పెంచడం, సరఫరా గొలుసు లకు ఆడిటింగ్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, మానవ హక్కుల కట్టుబాటు, పిల్లల హక్కులు, ఇతర డీసెంట్ వర్క్ సమస్యలపై రైతులకు సుస్థిరమైన పరిష్కారాలను అందించడం ఎకో లక్ష్యం అని అన్నారు.

## ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన లబ్ధిదారులకు యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ బీమా

హైదరాబాద్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన భారత ప్రభుత్వ చొరవ, తో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రతకు ఒక వెలుగురేఖగా నిరూపించబడింది. ఏడాదికి కనీసం రూ. 20 ప్రీమియంతో ప్రమాదవశాత్తు మరణం, వైకల్యం కవరేజీని అందించే లక్ష్యంతో రూపొందించబడిన ఈ పథకం, ఊహించని ఆర్థిక అనిశ్చితి సమయాల్లో కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే అనేక క్లెయిమ్లను విజయవంతంగా పరిష్కరించింది.ని అమలు చేయడంలో ప్రత్యేక భాగస్వామి అయిన యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో గత ఏడాది కంటే 17% వృద్ధితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 8 లక్షల మందికి బీమా చేసింది.పథకం ప్రారంభించినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లోని మొత్తం రాష్ట్రంలోని బీమా చేసిన వారి కుటుంబాలకు కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రూ. 4.5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పంపిణీ చేసింది.యూనివర్సల్ సోంపో, ప్రతి భారతీయ కుటుంబానికి ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తును సృష్టించేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేసింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలోని విభిన్న కమ్యూనిటీలకు కంపెనీ సహకారం అందించడం గర్వంగా ఉందని సదరు భీమా ప్రకటించింది.

# బధిరుల కోసం అమెజాన్ పేలో కేవైసీ సేవ



అందరినీ కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో భాగంగా డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రగామిగా ఉన్న అమెజాన్ పే, ఇటీవల వినికిడి, మాట లోపం ఉన్న భారతీయ వినియోగదారుల కోసం ఒక వీడియో సంకేత భాషలో కేవైసీ సేవను ప్రారంభించింది. ఇందులో సైన్ లాంగ్వేజ్‌ల ద్వారా కమ్యూనికేషన్ ఉంటుంది. అమెజాన్ పే ఉద్యోగులు, వినియోగదారుల మధ్య సంకేత భాషలో టూ-వే వీడియో కమ్యూనికేషన్‌ను ప్రారంభించే ప్రయత్నాన్ని కంపెనీ రూపొందించింది. సంకేత భాషపై ఆధారపడే వారి కోసం కేవైసీ ప్రక్రియను సునాయాసంగా చేయడం, డిజిటల్ చెల్లింపులను మరింత సులువగా చేసే లక్ష్యంతో కంపెనీ దీన్ని రూపొందించింది. డిజిటల్ భారత్‌కు అమెజాన్ నిబద్ధతతో ఈ వినూత్న ప్రయత్నాన్ని చేపట్టింది. డిజిటల్‌గా సాధికారత కలిగిన భారతదేశం కోసం విస్తృత దృష్టికి అనుగుణంగా, తన సేవలు అందరినీ కలుపుకొని, అందుబాటులో ఉండేలా నిర్ధారిస్తుంది. ఈ సేవ గురించి ఇన్ చెల్లింపులు, చెల్లింపులు, ఆర్థిక సేవల డైరెక్టర్ వికాస్ బన్సాల్ మాట్లాడుతూ, మా సంకేత భాష వీడియో కేవైసీ సేవ వినియోగదారుల అబ్సెషన్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌పై అమెజాన్ పే దృష్టికి సహజమైన పొడిగింపు. మేము మా అవరోధ రహిత సేవ పరిధిలో అమలు చేసిన ఈ సేవతో, మేము వీడియో కేవైసీ ద్వారా సులభంగా, సురక్షితంగా ప్రయోజనం పొందేందుకు వైకల్యాలున్న మా వినియోగదారులకు సేవలు అందుందుకునే చేస్తున్నాము. ఈ సేవ వారి రోజువారీ చెల్లింపు అవసరాల కోసం డిజిటల్ వాలెట్ మెరుగైన ప్రయోజనాలను అందిస్తుంది. మా ఉత్పత్తులు అందరికీ అందుబాటులో ఉన్నాయని, మా సేవలు, అనుభవాలు, కార్యాచరణ ప్రతి ఒక్కరికీ వారి సామర్థ్యంతో సంబంధం లేకుండా అందుబాటులో ఉండేలా చూడాలని మేము కోరుకుంటున్నాము అని వివరించారు.

## షేర్‌మార్కెట్ అధునాతన ఇంటెలిజెన్స్ లేయర్‌తో
# ఫోన్ పే కొత్త డిస్కవర్ విభాగం

షేర్ మార్కెట్‌తో ప్లాట్‌ఫారమ్‌లో తన డిస్కవర్ విభాగాన్ని ప్రారంభించినట్లు ఫోన్‌పే ప్రకటించింది, ఇది దాని అత్యాధునిక ఇంటెలిజెన్స్ లేయర్ ద్వారా మెరుగైన పెట్టుబడి అనుభవాన్ని సులభతరం చేస్తుంది. ఈ జోడింపు పెట్టుబడిదారులు, వ్యాపారులు ఇద్దరికీ మరింత అధునాతనమైన , పరిశోధన-ఆధారిత గమ్యస్థానాన్ని వర్తకం, మెరుగైన పెట్టుబడిని అందిస్తుంది.
ఇంటెలిజె న్స్‌ని బ్రోకింగ్‌తో కలపడం ద్వారా డిస్కౌంట్ బ్రోకింగ్‌ను ఎలివేట్ చేయడానికి షేర్.మార్కెట్ దృష్టికి అనుగుణంగా, డిస్కవర్ విభాగం పరిమాణాత్మక పరిశోధన-ఆధారిత మేధస్సుకు అతుకులు లేని యాక్సెస్‌ను నిర్ధారిస్తుంది. ఈ కొత్త మెరుగుదల దీని కోసం ప్రత్యేక విభాగాలను పరిచయం చేస్తుంది:
దీనితో ఫ్లాగ్‌షిప్ క్వాంట్ రీసెర్చ్ ఆధారిత వెల్త్‌బాస్కెట్లు, అన్ని మార్కెట్ సైకిల్స్‌లో పెట్టుబడులను ప్రారంభించడానికి అనువైనది, దీర్ఘ-కాలానికి అంకితమైనటీఎఫ్ -ఆధారిత వెల్త్ బాస్కెట్స్ ప్రీమియం మొమెంటం (స్మార్ట్ మొమెంటం), నాణ్యత, విలువ (సరైన ధర వద్ద అధిక నాణ్యత)పై నిర్మించిన డైరెక్ట్ స్టాక్స్ పరిశోధన ఆధారిత వెల్త్‌బాస్కెట్లు. సెక్టోరల్, థీమాటిక్ వెల్త్‌బాస్కెట్లు సెక్టార్, ఎమర్జింగ్ థీమ్స్ ఎక్స్‌పోజర్‌ను పొందుతాయి.
కొత్త జాబితాలతో అతుకులు లేని ప్రత్యేక ఐపిఓ విభాగాన్ని పరిచయం చేస్తోంది. ప్రారంభ పబ్లిక్ సమర్పణల యొక్క డైనమిక్ ల్యాండ్‌స్కేప్ ద్వారా పెట్టుబడిదారులకు మార్గనిర్దేశం చేయడానికి ఈ విభాగం పెట్టుబడిదారులకు సమగ్ర సమాచారం మరియు విశ్లేషణను అందిస్తుంది. .
త డిస్కవర్ విభాగం ప్రారంభోత్సవం గురించి షేర్. మార్కెట్ సిఈఓ ఉజ్వల్ జైన్ మాట్లాడుతూ, షేర్. మార్కెట్ పరిమాణాత్మక పరిశోధన-ఆధారిత మోడల్ ద్వారా పరిశోధన-ఆధారిత ఉత్పత్తులు, అనుభవాలను తీసుకురావడంపై దృష్టి సారించడం ద్వారా డిస్కౌంట్ బ్రోకింగ్‌ను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. మా బలం టెక్నాలజీ, డేటా, కంప్యూటింగ్ పవర్, ఇనిస్టిట్యూషనల్ క్వాంటిటేటివ్ రీసెర్చ్‌లో పెట్టుబడులపై ఆధారపడి ఉంది. మేము మా వినియోగదారులకు పెట్టుబడి అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తున్నామని ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నామన్నారు.

# ఐడిసి మార్కెట్‌స్కేప్‌లో సిగ్నిటిదే అగ్రస్థానం



హైదరాబాద్ : ప్రపంచంలోని ప్రముఖ ఏఐ ఐపి నేతృఎత్వంలోని డిజిటల్ అస్యూరెన్స్, డిజిటల్ ఇంజనీరింగ్ సేవల కంపెనీ అయిన సిగ్నిటీ టెక్నాలజీస్ ఐడిసి .....మార్కెట్స్కేప్లో..... వరల్డ్‌వైడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ సర్వీసెస్ 2023 వెండర్ అసెస్మెంట్ . ప్రధాన ప్లేయర్గా స్థానం పొందింది: ఐడిసి మార్కెట్స్కేప్ అధ్యయనం ప్రకారం, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ సర్వీస్ ప్రొవైడర్లతో సంస్థలు ఎక్కువగా భాగస్వామ్యం అవుతున్నాయి, ఎందుకంటే సాఫ్ట్‌వేర్ ఉత్పత్తి, కార్యకలాపాల పరివర్తన యొక్క ప్రతి అంశాన్ని విస్తరించడం కొనసాగుతుంది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తి లేదా ప్లాట్‌ఫారమ్ డెవలప్‌మెంట్ లైఫ్ సైకిల్‌లోని ప్రతి దశ క్లౌడ్, జెనరేటివ్ ఏఐ ఐపి (మెషిన్ లెర్నింగ్), అనలిటిక్స్ మరియు ఎజైల్, మైక్రోసర్వీసెస్, కంటిన్యూస్ ఇంటిగ్రేషన్/నిరంతర డెలివరీ వంటి కొత్త సాఫ్ట్‌వేర్ మెథడాలజీల ద్వారా . డాకర్, కుబెర్‌నెట్స్, కంటైనర్లీకరణ. ఆధునికీకరించబడుతోందిఈ నివేదిక ప్రకారం, సిగ్నిటీ యొక్క కస్టమర్లు కంపెనీకి వినూత్నమైన సేవలను అందించడం, దాని సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ సేవల విలువను కమ్యూనికేట్ చేయగల సామర్థ్యం మరియు ఇది వారి వ్యాపారాన్ని ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది అనే దాని కోసం కంపెనీని బాగా రేట్ చేసారు. ప్రతి ఐఎస్‌వి, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫారమ్‌లు, కస్టమ్ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సేవల సామర్థ్యాలలో దాని సేవలను బలోపేతం చేయడానికి సిగ్నిటీని ఐడిసి అత్యంత రేట్ చేసింది. సిగ్నిటీ యొక్క కస్టమర్లు పూర్తి జీవిత చక్రాన్ని అందించే దాని సామర్థ్యాన్ని మెచ్చుకున్నారు, ఇందులో వ్యాపార సమస్య అవగాహన, డిజైన్ ఆలోచన, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ సేవలు ఉన్నాయి. ఈ గుర్తింపుపై సిగ్నిటీ టెక్నాలజీస్ సిఈఓ శ్రీకాంత్ చక్కిలం వివరిస్తూ... ఐడిసి .....మార్కెట్స్కేప్.... నుండి వచ్చిన ఈ అంగీకారం మా కస్టమర్లు మాపై ఉంచిన నమ్మకాన్ని, మొత్తం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లైఫ్ సైకిల్‌లో వారి వ్యాపారాలను సానుకూలంగా ప్రభావితం చేసే మా సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని మేము నమ్ముతున్నాము. అనేక ఫార్చ్యూన్ 500 మరియు గ్లోబల్ 2000 కంపెనీలు క్వాలిటీ ఇంజనీరింగ్ స్పేస్‌లోతమ అంతిమ కస్టమర్లకు డిజిటల్ అనుభవాలను అందించడంలో సహాయ పడింది, ఈ గుర్తింపు మా సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ కెపాబిలిటీని ఎక్కువగా అమ్మే, క్రాస్ సెల్లింగ్ చేసే మా సామర్థ్యాన్ని బలపరుస్తుందని తెలుపారు.శ్హ

## హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్
# 'ఆర్ట్ ఫర్ హెూప్' థ్రిల్లింగ్ థర్డ్ ఫేజ్



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ , హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ విభాగం, భారతీయ కళాకారులకు మద్దతుగా నిలిచే ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన ఆర్ట్ ఫర్ హోప్ 3వ ఎడిషన్‌ను ప్రకటించడం ఆనందంగా ఉంది. గ్రాంట్ అప్లికేషన్ 09 డిసెంబర్ 2023 వరకు భారతీయ కళాకారులందరికీ అందుబాటులో ఉంటుంది.
'ఆర్ట్ ఫర్ హోప్ 2024' గురించి వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, ఏవిపి వర్టికల్ హెడ్ - కార్పొరేట్ వ్యవహారాల మిస్టర్. పునీత్ ఆనంద్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందించేది, మరియు అర్థవంతమైన మార్పు కోసం కళను ఉపయోగిస్తోంది. హ్యుందాయ్ యొక్క గ్లోబల్ షేర్డ్ వాల్యూని సృష్టించడం 'కొనసాగింపు' తత్వశాస్త్రం క్రింద భవిష్యత్ తరాల కోసం. 'ఆర్ట్ ఫర్ హోప్' ద్వారా, హ్యుందాయ్ కేవలం ఆర్ట్ ప్రోగ్రామనిర్వహించడం లేదు, ఇది ఔత్సాహిక కళాకారుల ఆశలు, కలలపై పెట్టుబడి పెడుతోంది. వారు అభివృద్ధి చెందడానికి వనరులు, గుర్తింపు అవసరం అన్నారు.
'ఆర్ట్ ఫర్ హోప్ 2024' గ్రాంట్ విజువల్ ఆర్ట్, డిజిటల్ ఆర్ట్స్, పెర్ఫార్మెన్స్ ఆర్ట్స్, ఫోక్ అండ్ ట్రెడిషనల్ ఆర్ట్స్ కమ్యూనిటీ ఆర్ట్స్ కేటగిరీలలో వ్యక్తిగత కళాకారులు, సామూహిక విభాగాల్లో తెరవబడింది. గ్రాంట్ ముగింపులో ఆర్ట్‌వర్క్‌లు, గ్రాంట్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించే ఆర్ట్ ఫెస్టివల్ న్యూ ఢిల్లీలో నిర్వహించబడుతుంది. ప్రాజెక్ట్ కాన్సెప్ట్, ఆర్టిస్టుల నేపథ్యం, ప్రాజెక్ట్‌ల కమ్యూనిటీ ప్రభావంపై ఐదుగురు సభ్యుల జ్యూరీ తుది విజేతలను ఎంపిక చేస్తుంది.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ను పెంపొందించే దిశగా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఈరోజు రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బిఐహెచ్)తో తన భాగస్వామ్యాన్ని ఐ-ఇన్నోవేట్ను పరిచయం చేయడానికి ప్రకటించింది, ఇది ప్రత్యేకంగా ఫిన్‌టెక్‌లను వికలాంగులపై దృష్టి సారించడం కోసం రూపొందించబడింది. ఈ చొరవ అసిస్టివ్ టెక్నాలజీని మెరుగుపరచడం మాత్రమే కాకుండా, విభిన్న వికలాంగుల కోసం ఆర్థిక చేరికను విప్లవాత్మకంగా మార్చడంపై దృష్టి సారించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ, ఆర్థిక రంగం అంతటా ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించే ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, దాని సిఎస్ఆర్ బ్రాండ్ పరివర్తన్ క్రింద, దాని పరివర్తన్ స్టార్టప్ గ్రాంట్స్ ప్రోగ్రామ్ ద్వారా సోషల్ స్పేస్‌లో పనిచేసే స్టార్టప్లకు మద్దతు ఇస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ఇప్పటికే ఉన్న అంతరాలను తగ్గించడానికి, వికలాంగులకు ఆర్థిక సౌలభ్యాన్ని పెంచడానికి సామాజిక ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ప్రభావితం చేయడానికి కలిసి వచ్చాయి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రిటైల్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ స్మితా భగత్ మాట్లాడుతూ, దాదాపు మూడు వంతుల మంది వికలాంగులు దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. మన దేశంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులు అధికారిక ఆర్థిక సేవలను పొందలేరు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆర్‌బిఐహెచ్‌తో కలిసి ఆర్థిక సేవలను స్వీకరించడంలో అంతరాలను గుర్తించడానికి, ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులకు సాధికారత కల్పించే సమ్మిళిత ఆర్థిక ఉత్పత్తులను ఆవిష్కరించడానికి సహకరిస్తోంది. మేము అందరికీ బ్యాంక్, ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం ఆర్థిక చేరిక అనేది సముచిత ఎజెండా కాదని నమ్ముతున్నాము; ఇది దేశవ్యాప్త ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలకు ఉత్ప్రేరకం. మా లక్ష్యం స్పష్టంగా ఉంది - భారతదేశం వలె విభిన్నమైన బ్యాంకింగ్ వ్యవస్థను నిర్మించడం జరిగితందన్నారు.

## మరో ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించిన మేక్ ఓ

ప్రీమియర్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ విజయవంతం కావడంతో నగరంలో రెండో స్టోర్‌ను, బంజారాహిల్స్ లో 22వ స్టోర్ పాన్ ఇండియాను మేక్ ఓ ప్రారంభించింది. ఇతర అనుభవ కేంద్రాల మాదిరిగానే, బంజారాహిల్స్ సెంటర్ సర్టిఫైడ్ డాక్టర్లు, ఆర్థోడాంటిస్టులు, డెర్మటాలజిస్టులతో కాంప్లిమెంటరీ కన్సల్టేషన్లను అందిస్తుంది. అలాగే కాంప్లిమెంటరీ టూత్ స్కాన్, లేజర్ హెయిర్ రిమూవల్ ట్రయల్స్. మేక్ ఓ ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పూణేలో 22 కేంద్రాలను కలిగి ఉంది. 2022లో ప్రారంభించబడిన, మేక్ ఓ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు భారతదేశం అంతటా అనుభవజ్ఞులైన, క్రియాత్మకమైన ఇక్కడ కస్టమర్ స్మైల్, స్కిన్, హెయిర్ సమస్యలకు అర్హత కలిగిన నిపుణులు, అధునాతన సాంకేతికతతో చికిత్స పొందవచ్చు. మాదాపూర్‌లో హైదరాబాద్

## అమెరికాలో దారుణంగా పడిపోయిన
# జాబ్ ఓపెనింగ్స్

- అమెరికాలో రెండోసారి 90 లక్షల కంటే తక్కువకు పడిపోయిన ఉద్యోగావకాశాలు
- అక్టోబర్ చివరి బిజినెస్ డే నాడు ఖాళీగా 8.73 మిలియన్ ఉద్యోగాలు
- ప్రస్తుతం ప్రతి ఉద్యోగార్థికి 1.3కు పడిపోయిన జాబ్ ఓపెనింగ్స్




వాషింగ్టన్ : అమెరికాలో ఉద్యోగావకాశాలు దారుణంగా పడిపోయాయి. 2021 మార్చి తరువాత అక్టోబర్‌లో అమెరికాలో ఉద్యోగావకాశాల సంఖ్య రెండవ సారి 90 లక్షల కంటే తక్కువకు పడిపోయింది. యూఎస్ లేబర్ మార్కెట్ కూలింగ్‌ను ఇది సూచిస్తోంది. తాజా జాబ్ ఓపెనింగ్స్, లేబర్ టర్నోవర్ (జేవోఎల్‌టీఎస్) ప్రకారం, అక్టోబర్ చివరి బిజినెస్ డే నాడు 8.73 మిలియన్ ఉద్యోగాలు ఖాళీలుగా మిగిలిపోయాయి. 2021 మార్చి తరువాత ఈ సంఖ్య అత్యల్పం. గత నెలలో విడుదలైన బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ ప్రకారం అక్టోబర్‌లో, 2021 జనవరి నుంచి ఉద్యోగాలు కనిష్ఠ స్థాయికి మందగించడం ఇది రెండవసారి. అదే సమయంలో అక్టోబర్‌లో నిరుద్యోగ స్థాయి 6.51 మిలియన్‌కు చేరుకుంది. అంటే ప్రతి ఉద్యోగార్థికి ఇప్పుడు 1.3 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. 2020 మార్చిలో మహమ్మారి విజృంభణకు ముందు, ఇప్పటికే కష్టతరమైన లేబర్ మార్కెట్‌లో ఒక నిరుద్యోగికి 1.2 ఉద్యోగావకాశాలు ఉన్నాయి. 2022 మార్చిలో ప్రతి నిరుద్యోగికి 2.0 ఉద్యోగావకాశాలను పెంచడానికి ముందు, కొవిడ్ పరిమితుల ద్వారా ప్రభావితమైన రంగాల్లో భారీ తొలగింపులు చోటు చేసుకున్నాయి. దీనితో 2020 ఏప్రిల్ నాటికి ఆ సూచీ 0.2కి క్రాష్ అయింది. 2021 ఆగస్టులో 8.3 మిలియన్ల మంది నిరుద్యోగులకు 11 మిలియన్ ఉద్యోగాలు ఉండగా, ప్రస్తుతం ఒక్కో ఉద్యోగార్థికి అత్యల్పంగా 1.3 జాబ్ ఓపెనింగ్స్ మాత్రమే ఉన్నాయి.

## మైనింగ్ రంగంలో పిపిఎస్ మోటార్స్‌లో
# స్కానియా ఇండియా భాగస్వామ్యం

హైదరాబాద్ : స్కానియా కమర్షియల్ వెహికల్స్ ప్రై.లి. పిపిఎస్ మోటార్స్‌లో తన ప్రత్యేక భాగస్వామ్యాన్ని ప్రకటించింది, భారతదేశంలోని స్కానియా మైనింగ్ టిప్పర్లకు ఏకైక ప్రతినిధిగా వారిని నియమించింది. ఈ సహకారం అమ్మకాలు, సేవా కార్యకలాపాలకు పాన్ ఇండియా కవరేజీని నిర్ధారిస్తుంది. స్కానియా ఇండియా ఎల్లప్పుడూ సాంకేతికత ద్వారా ఆధారితమైన మరియు ఆవిష్కరణల ద్వారా నడిపించబడే స్థిరమైన రవాణా పరిష్కారాలను నడపడంలో నమ్మకం కలిగి ఉంది. అధిక లభ్యత, పెరిగిన ఉత్పాదకత, మెరుగైన కస్టమర్ లాభదాయకతకు దారితీసే గని యొక్క క్లిష్టమైన పాయింట్లను గుర్తించడం, విశ్లేషించడం, నిరంతరం ఆప్టిమైజ్ చేయడం ద్వారా కంపెనీ తగిన పరిష్కారాలను అందిస్తుంది. ఈ కొత్త సహకారం భారతదేశంలో నెట్వర్క్ విస్తరణ మరియు అధునాతన కస్టమర్ మద్దతు పట్ల స్కానియా యొక్క హామీకి నిదర్శనం.ఈ విసయంపై స్కానియా కమర్షియల్ వెహికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ జోహన్ పి ష్లిటర్. మాట్లాడుతూ, పిపిఎస్మోటార్స్‌లో ఇటీవలి ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా, భారతదేశంలోని మా మైనింగ్ టిప్పర్స్ సెగ్మెంట్‌పై దృష్టి సారించిన ప్రభావవంతమైన కూటమికి మేము పునాది వేశాము. మా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా, నికర జీరో ఉద్గార లక్ష్యాన్ని చేరుకోవడంలో భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు గణనీయమైన సహకారం అందించడం పట్ల మేము ఆశాజనకంగా ఉన్నామన్నారు.

# మనం చెబితే మార్పు రాదు



సెలెబ్రెటీలు చెబితేనో.. సినిమాలలో సందేశాలు ఇవ్వటం వల్లనో జనాలు మారతారు అనుకోవటం భ్రమ. అలా అనుకుంటే ఎన్ని సినిమాలు మంచి సందేశాలు ఇవ్వలేదు.. ఎంతమంది సెలబ్రెటీలు మంచి కారణం కోసం ప్రచారం చేయ లేదు. ఎవరో చెబితే జనాలు మారటం జరగదు. వారంతట వారిలో మార్పు రావాలి అన్నారు నటుడు సంపూర్ణేష్ బాబు. తాను నటించగా ఇటీవల విడుదలై మంచి విజయం అందుకున్న మార్టిన్ లూథర్ కింగ్ సినిమా ఇప్పుడు ప్రముఖ ఓటిటి వేదిక సోనీ లివ్ లో ప్రసారమవుతుంది. దీనికి అపూర్వ స్పందన లభిస్తుండటం విశేషం. ఓటు కు నోటు నేపథ్యం లో సాగే ఈ చిత్రం వర్తమాన రాజకీయాలపై వ్యంగ్య చిత్రంగా ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్టంలో ఎన్నికలు జరుగుతుండటం తో ఓటర్ల లో చాలా మంది తమను తాము ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలలో తమను తాము ఊహించుకుంటున్నారు.
ఈ నేపథ్యంలో సంపూర్ణేష్ బాబును ఓటర్లకు ఏమి చెప్పాలనుకుంటున్నారు అని అడిగినప్పుడు పై వ్యాఖ్యలు చేశారు. తమకు మంచి జరగాలనుకుంటే మంచి వారిని ఎన్నుకోవాలన్న ఆయన, ఎవరి అవసరాలు వారికి ఉంటాయి, దానిని తప్పు పట్టలేము కానీ, మన భవిష్యత్‌ను నిర్ణయించుకునే అవకాశం వచ్చినప్పుడు మాత్రం దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు తప్పని సరిగా వేయాలన్న ఆయన, ఓటును మాత్రం వ్యర్థం చేయవద్దని పిలుపునిచ్చారు. ఓటు ప్రాధాన్యతను తమ మార్టిన్ లూథర్ కింగ్‌లో వినోదాత్మకంగానే అయినా సందేశాత్మకంగా చెప్పామన్న ఆయన, ఇప్పుడు దీనిని మీ ఇంటిలోనే చూడవచ్చన్నారు. తన ఓటును వ్యర్థం చేయటం లేదని, ఓటు వేయటం కోసమే తాను ఊరికి వెళ్లానని చెప్పారు.
ఓటిటిలు తమ లాంటి చిన్న చిత్రాల నాయకులకు, నేరుగా ప్రజలు ఇళ్లకు చేరే అవకాశం కల్పిస్తున్నాయంటూ, తన గత చిత్రాలు ఓటిటిలలో చక్కటి వ్యూయర్ షిప్ సొంతం చేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. మార్టిన్ లూథర్ కింగ్ కూడా సోని లివ్ లో అదే తరహా ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.
త్వరలోనే తాను నటించిన 'సోదరా' చిత్రం విడుదల కానుందన్న ఆయన ఇది కూడ వినోదభరిత చిత్రమేనని ఈ సందర్భంగా వెల్లడించారు.

# నేడు రాజధానిలో ట్రాఫిక్ ఆంక్షలు

తెలరాణబ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. గురువారం జరగనున్న ఈ కార్యక్రమం కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువారం ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఈ మేరకు వివరాలను రాష్ట్ర డీజీపీ రవి గుప్తా తెలిపారు.
గురువారం మధ్యాహ్నం 1.04 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలతో వాహనాలు దారి మళ్లించడం ద్వారా రవీంద్రభారతి, ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ కాంప్లెక్స్, బషీర్ బాగ్, ఎస్బీఐ గన్పౌండ్రి, అబిడ్స్ సర్కిల్, లిబర్టీ సర్కిల్, హిమాయత్ నగర్, అసెంబ్లీ, ఎంజే మార్కెట్ కూడళ్ల వద్ద వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏదైనా అసౌక ర్యం ఏర్పడితే హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

**ట్రాఫిక్ ఆంక్షలు ఇలా.. :**


పబ్లిక్ గార్డెన్ నుంచి ఎల్బీ స్టేడియం వైపు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లించడం జరుగుతుంది. ఎస్బీఐ గన్ ఫౌండ్రీ నుంచి వచ్చే వాహనాలు చాపెల్ రోడ్డు వైపు మళ్లింపు బషీర్ బాగ్ నుంచి ఎల్బీ స్టేడియం వైపు వచ్చే వాహనాలు కింగ్ కోఠి వైపు, సుజాత స్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ బిల్డింగ్ వైపు వచ్చే వాహనాలు నాంపల్లి వైపు మళ్లిస్తారు. మరోవైపు ఎల్బీ స్టేడియంలో కొనసాగుతున్న ఏర్పాట్లను తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, సీపీ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ కలిసి పరిశీలించారు.



### 13న పార్లమెంటుపై

# దాడి చేస్తాం

● ఖలిస్తానీ లీడర్ హెచ్చరిక ● వీడియో విడుదల చేసిన గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ● అప్రమత్తమైన భద్రతబలగాలు
● పార్లమెంట్‌పై దాడి ఘటనను గుర్తు చేసేలా వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కెనడాలో దాక్కున్న ఖలిస్తానీ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్ తాజాగా మరొక సారి బెదరింపులకు పాల్పడ్డాడు. ఈ నెల 13న లేదా అంత కంటే ముందే భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని హెచ్చరించాడు. పన్నూన్ ఈమేరకు ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియా ద్వారా విడుదల చేశాడు. 2001లో పార్లమెంట్‌పై దాడి చేసిన ఘటనను గుర్తు చేసేలా ఈ వీడియోలో బెదరింపులకు దిగాడు. 'ఢిల్లీ బనేగా ఖలిస్తాన్' అనే శీర్షికతో అఫ్జల్ గురు (పార్లమెంట్ పై దాడి ఘటనలో నిందితుడు) పోస్టర్ ఉన్న ఈ వీడియోలో పన్నూన్ మాట్లాడాడు. తనను చంపేందుకు భారత ఏజెన్సీలు పన్నిన కుట్రలు విఫలమయ్యాయని అన్నాడు. పన్నూన్ హెచ్చరికల నేపథ్యంలో భారత భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. సెక్యూరిటీ మరింత టైట్ చేశాయి. కీలక ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లను తనిఖీ చేశాయి. ఇటీవల ఎయిర్ ఇండియా విమానాన్ని పేల్చేస్తామని, నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానంలో ఎవరూ ప్రయాణించవద్దని పన్నూన్ వార్నింగ్ ఇచ్చాడు. నవంబర్ 4న విడుదల చేసిన ఒక వీడియోలో పన్నూన్ మాట్లాడుతూ, నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాన్ని పేల్చేస్తామని, ఆ రోజు సిక్కులు ఎవరూ ఎయిర్ ఇండియా విమానం ఎక్కవద్దని సూచించాడు. అదే రోజు క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుండడంతో పోలీసులు, భద్రత బలగాలు అలర్ట్ అయ్యాయి. కీలక ప్రాంతాల్లో సెక్యూరిటీ పెంచాయి.

# సీనియర్లకు ఝలక్

● మూడు రాష్ట్రాల్లో బీజేపీ సీఎంలుగా కొత్త ముఖాలు ● మూడు రాష్ట్రాల సీఎంల ఎంపికపై బీజేపీ కసరత్తు ● 2024లో ఎంపీలే టార్గెట్‌గా బీజేపీ తాజా వ్యూహం ● వచ్చే సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా కాషాయ పార్టీ ప్లాన్ ● సీనియర్లను పక్కన పెట్టాలని నిర్ణయించిన అధిష్ఠానం

న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో ఘన విజయాలు సాధించిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి ముఖ్యమంత్రుల ఎంపిక సవాలుగా మారుతోంది. ముఖ్యంగా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో మరొక సారి అధికారంలోకి రావాలంటే కీలకమైన మూడు హిందీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల గెలుపుతో జోరు మీద ఉన్న బీజేపీ జాగ్రత్తగా పావులు కదిపితే ఇక్కడి నుంచి భారీగా ఎంపీలను గెలిపించు కోవచ్చనే ఆలోచనలో ఉంది. దీనితో ఆ మూడు రాష్ట్రాల్లోనూ కొత్త ప్రయోగానికి సిద్ధం అవుతోంది. అయితే, వచ్చే ఏడాది జరగబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆ మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా కొత్తవారికి అవకాశం కల్పించనున్నారని బీజేపీ వర్గాలు సూచించాయి. మూడు రాష్ట్రాల సీఎంల ఎంపికపై కేంద్ర అధినాయకత్వం చర్చిస్తోందని, ఆశావహుల పేర్లను పరిశీలిస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రుల ఎంపికపై ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో మంగళవారం నాలుగున్నర గంటలకు పైగా సమావేశం జరిగింది. ఇందులో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. అనంతరం మూడు రాష్ట్రాల ఇన్‌చార్జిలతో నడ్డా, షా పలు సార్లు భేటీ అయి ఆశావహుల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. త్వరలోనే ఆ మూడు రాష్ట్రాలకు కేంద్ర నాయకత్వం పరిశీలకులను నియమించనున్నది. వార్లు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో సమావేశమై అభిప్రాయాన్ని తీసుకోనున్నారు. మధ్య ప్రదేశ్‌లో ప్రస్తుత సీఎం శివరాజ్ సింగ్ చౌహన్‌తో పాటు కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషీ, జ్యోతిరాదిత్య సింధియా, నరేంద్ర సింగ్ తోమర్, సీనియర్ నేత కైలాశ్ విజయ్‌వర్గీయ సీఎం పదవిని ఆశిస్తున్నారు. ఇక, రాజస్థాన్‌లోనూ వారి జాబితా పెద్దదిగానే ఉంది. మాజీ సీఎం వసుంధర రాజే సింధియా, లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా, కేంద్ర



మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషి, జోధ్‌పూర్ యువరాణి దియా కుమారి, బాబా బాలక్‌నాథ్ సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కాగా, వసుంధర రాజే సింధియాకు 64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందనే ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మంగళవారం 68 మంది ఎమ్మెల్యేలకు రాజే ఫోన్ చేసి తనను కలవాలని చెప్పినట్లు సమాచారం. వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు మాజీ సీఎం కలిశారని, కొంత మంది స్వతంత్రులు కూడా ఉన్నారన తెలుస్తోంది. అయితే, ఎమ్మెల్యేలు మాత్రం తాము మర్యాదపూర్వకంగా కలిశామని, పార్టీ నాయకత్వం రాజేని రాష్ట్రంలో సీఎం పదవికి ఎంచుకుంటే మద్దతు ఇస్తామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ విషయానికి వస్తే మాజీ సీఎం రమణ్ సింగ్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ సావ్, ధర్మలాల్ కౌశిక్, మాజీ ఐఏఎస్ అధికారి ఓపీ చౌధురి పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తోంది. అయితే, బీజేపీ నాయకత్వం తనదైన ఎంపికలతో ఆశ్చర్యానికి గురి చేయనున్నది. వచ్చే ఎన్నికలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కీలకమైన ఆ రాష్ట్రాలకు కొత్త సీఎంలను ఎంపిక చేయాలని కమలనాథులు భావిస్తున్నారు.

### రూ. 5060 కోట్ల తక్షణ సాయం కోసం

# కేంద్రానికి స్టాలిన్ లేఖ

● మిగ్జామ్ తుపాను కారణంగా తమిళనాడులో భారీ వర్షాలు
● రిలీఫ్ ఫండ్ కింద ఆ మొత్తం ఇవ్వాలని ప్రధానిని కోరిన స్టాలిన్
● నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని పంపాలని విన్నపం




చెన్నై : మిగ్జామ్ తుపాను కారణంగా తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి. చెన్నై మహానగరంతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు వరద నీట మునిగాయి. తుపాను కారణంగా తమిళనాడుకు భారీ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ రాశారు. రిలీఫ్ ఫండ్ కింద తక్షణమే రూ. 5,060 కోట్లను ఇవ్వాలని ప్రధాని మోడీని కోరుతూ ఆయన లేఖ రాశారు. నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని పంపాలని కోరారు. ఈ లేఖను ప్రధాని మోడీకి డీఎంకే ఎంపీ టీఆర్ బాలు అందజేయనున్నారు. మరొక వైపు తుపాను కారణంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. తెలంగాణలో సైతం కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. వర్షాల నేపథ్యంలో, అన్ని రకాల సహాయక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పదవిని చేపట్టబోతున్న రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

### ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళల జాబితాలో

# నలుగురు భారతీయులకు చోటు

● 32వ స్థానంలో నిలిచిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
● 60వ స్థానంలో రోష్నీ నాడార్, 70వ స్థానంలో సోమ మోండల్, 76వ స్థానంలో కిరణ్ మజుందార్ షాలకు చోటు ● మొదటి స్థానంలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్



న్యూఢిల్లీ : ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో నలుగురు భారతీయులకు చోటు దక్కింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 32వ స్థానంలో నిలిచారు. హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో రోష్నీ నాడార్ మల్హోత్రా 60వ స్థానంలో, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ సోమా మోండల్ 70వ స్థానంలో, బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా 76వ స్థానంలో నిలిచారు. యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ బాస్ క్రిస్టీన్ లగార్డ్, అమెరికా ఉపాధ్యక్షురాలు కమల్ హారిస్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. కాగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ 2019 మే నెలలో పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖను ఆమే నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లో అడుగు పెట్టడానికి ముందు ఆమె యూకేలో అగ్రికల్చరల్ ఇంజనీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లో కీలక పాత్రలు పోషించారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా కూడా సేవలు అందించారు. ఇక హెచ్‌సీఎల్ కంపెనీ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ కూతురైన రోష్నీ నాడార్ 2020 జూలై నుంచి కంపెనీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వ్యూహాత్మక అడుగులు వేస్తూ కంపెనీని ముందుకు నడిపిస్తున్నట్లు ఫోర్బ్స్ పేర్కొంది. సెయిల్ చైర్‌పర్సన్ మోండల్ విషయానికి వస్తే 2021లో ఆమె ఈ బాధ్యతలు స్వీకరించారు. ఆమె నేతృత్వంలో మొదటి ఏడాదిలోనే కంపెనీ లాభాలు ఏకంగా మూడు రెట్లు పెరిగాయి. కంపెనీ చక్కటి ఆర్థిక వృద్ధి సాధించిందని ఫోర్బ్స్ పేర్కొంది. బయోఫార్మాస్యూటికల్ కంపెనీ బయోకాన్ వ్యవస్థాపకురాలైన మజుందార్ షా స్వయంగా ఎదిగిన మహిళల్లో ఒకరని రిపోర్ట్ ప్రశంసించింది.

# రాహుల్ ఫస్ట్ ఛాయిస్ రేవంత్ రెడ్డి

● ఎదురు చెప్పలేకపోయిన ఏఐసిసి పెద్దలు ● ధిక్కరించలేక వెనుతిరిగిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసే విషయంలో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అలా ఓపెన్ అలవోకగా కాంగ్రెస్ పార్టీకి సంచలన విజయాన్ని అందించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా పలువురు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ దృష్టిలో రేవంత్ రెడ్డి బలంగా ఉండటమే దీనికి కారణం. తెలంగాణకు సంబంధించి రేవంత్ రెడ్డిని మొదటి నుంచి రాహుల్ గాంధీ కీలకమైన నేతగా పరిగణిస్తూ వచ్చారు. పలు కారణాల నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫస్ట్ ఛాయిస్గా రేవంత్ రెడ్డి మారారు. రెండో పేరు గురించి కానీ, రెండో నేత గురించి కానీ ఆయన ఆలోచించలేదు. వరంగల్ లో రైతు డిక్లరేషన్ కు హాజరైనప్పుడుకానీ, భారత్ జోడో యాత్రలోకానీ, ఎటువంటి కార్యక్రమం తెలంగాణలో జరిగినా రాహుల్ గాంధీ నుంచి ఫస్ట్ ఛాయిస్ గా రేవంత్ రెడ్డే నిలిచారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా రేవంత్ వైపే మొగ్గారు. చేవెళ్లలో జరిగిన దళిత డిక్లరేషన్ సభకు హాజరైన సందర్భంలో రేవంత్ పనితీరు ఆయనను ఆకట్టుకుంది. అలాగే మొదటి నుంచి డీకే శివకుమార్ తో సమన్వయం చేసుకుంటూ పార్టీని విజయపథంలో నడిపించిన రేవంత్ రెడ్డి కాకుండా వేరే పేరు ఏదీ డీకేకు ఛాయిస్ గా కనిపించలేదు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత సీఎల్పీ సమావేశానికి ముందు నాయకులతో చర్చించిన అంశాలు, సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు వేర్వేరుగా వ్యక్తం చేసిన అభిప్రాయాలతో కూడిన నివేదికను పరిశీలకులు అధిష్ఠానానికి అందజేశారు. అయితే హైకమాండ్ తన నిర్ణయాన్ని వెంటనే ప్రకటించలేదు. ఏకాభిప్రాయం కుదరకపోవడంతోనే మరోసారి అగ్రనేతలు సమావేశమయ్యారు. ఇదే సమయంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ నాయకులను కలిశారు. ముఖ్యమంత్రి పదవికి తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలని కోరారు. రేవంతడ్డి మాత్రం హైదరాబాద్లో ఎమ్మెల్యేలు బస చేసిన హోటల్లోనే ఉండిపోయారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్గాంధీ, కేసీ వేణుగోపాల్, పరిశీలకులు డీకే, ఠాక్రే సమావేశమయ్యారు. రేవంతడ్డి పేరును ఖరారు చేయాలని రాహుల్గాంధీ సూచించగా, మిగిలిన వారు కూడా రేవంత్వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కేసీ వేణుగోపాల్, డీకే, ఠాక్రేలు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి అధిష్ఠానం నిర్ణయాన్ని వారికి తెలిపారు. ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ్, భట్టిల సమక్షంలోనే రేవంతడ్డిని సీఎల్పీ నేతగా నిర్ణయించారు. 7న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రకటించారు.



# కాబోయే సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు

● విద్యారంగ అభివృద్ధి కోసం, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం
● మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేస్తారని ఆశిస్తున్నాం : టిపిటిఎఫ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ పి నాగిరెడ్డిలు సంయుక్తంగా నిర్వహించిన ప్రకటనలో వారు నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్య బలోపేతానికి, విద్యారంగ ఉపాధ్యాయ సంక్షేమానికి కృాఎషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృాఎద్ధికి ప్రభుత్వం చేపట్టే అన్ని చర్యలకు టి పి టి ఎఫ్ సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ విధం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాం. విద్యారంగ సమస్యలను శ్వేత పత్రం ద్వారా ప్రజలకు తెలియ పరచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయడం ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి స్వయంగా విద్యారంగం పై సమీక్షలు జరపాలని కూడా ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# వారిధిగా ఉంటా

● సచివాలయం వద్ద ఉద్యోగుల సంబరాలు
● కొత్త ప్రభుత్వంతో ప్రజాస్వామిక పాలన
● తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో ప్రజాస్వామిక పాలన సాగుతుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ లోని సచివాలయం వద్ద ఉద్యోగుల సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో కోదండరామ్ పాల్గొన్నారు. ఉత్సాహంగా హర్షధ్వానాలు చేశారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధానాలపై కోదండరామ్ మరోసారి విమర్శలు చేశారు. ఉద్యోగ సంఘ నేతలతోనే ఉద్యోగుల హక్కులను హరించారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలో ప్రజాస్వామిక పాలన ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తాని కోదండ హామీ ఇచ్చారు.

## ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి చీరలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి, కంచిపట్టు చీరలను తయారు చేసేది మన తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలోనే. ఇక్కడి కంచి పట్టుచీరలు పోచంపల్లి చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తాయి. చేనేత కార్మికుల సృాఎజనాత్మకత, నూతన డిజైన్లతో చేనేత వస్త్రాల తయారీ, ఉత్తమ మార్కెటింగ్, ఆన్ లైన్ విక్రయాలు చేస్తోన్న భూదాన్ పోచంపల్లికి మరో ఆసియా అంతర్జాతీయ అవార్డు దక్కింది. మన పోచంపల్లి పట్టుచీరల ఖ్యాతి ఖండాతరంగా వ్యాప్తి చెందుతోంది. విదేశీయులు సైతం మన చీరలను ఇష్టపడుతున్నారు. ఇక్కత్ చీర పోచంపల్లిలో తయారైన అద్భుత కళారూపం అనడంలో అతిశయోక్తి లేదు. చేనేత రంగంలో ఉత్తమ సేల్స్, తయారీ, కొత్త డిజైన్లు, ఆన్ లైన్ సృాఎజనాత్మకత , ఆఫ్ లైన్ విక్రయాల నిర్వహణకు ప్రతి ఏటా రూలా ఆసియా సంస్థ బెస్ట్ హ్యాండ్లూమ్ అవార్డును ప్రదానం చేస్తుంది. ఈ సారి ఈ అవార్డుకోసం భారత్ తో పాటు శ్రీలంక, భూటాన్, మలేషియా, నేపాల్, కెన్యా, మాల్దీవులు, మారిషస్ దేశాల నుంచి చేనేత వస్త్రాలను తయారు చేసే వ్యాపారులు, ఆన్ లైన్ విక్రయాలు చేస్తున్నవారు పోటీ పడ్డారు. ఇక్కత్ వస్త్రాలకు ఉత్తమ మార్కెటింగ్ కల్పించినందుకు గాను ఈ ఏడాది యాదాద్రి జిల్లా పోచంపల్లికి చెందిన ఇక్కత్ వరల్డ్ అధినేత గంజి యుగంధర్‌కు బెస్ట్ హ్యాండ్లూమ్ అవార్డు లభించింది.

# ప్రమాణస్వీకారానికి రండి

● ప్రజా ప్రభుత్వమిది ● మాది అభివృద్ధి పథం
● అండగా ఉండండి- ఆశీర్వదించండి ● ప్రజలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం ● తరలిరానున్న సోనియా, రాహుల్, సిద్ధరామయ్య, మల్లికార్జున ఖర్గే, స్టాలిన్, వేణుగోపాల్, మాణిక్ రావు టాక్రే, శివ కుమార్, వాయిలార్ రవి, దిగ్విజయ్ సింగ్ కుంతియా ప్రభృతులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించి రాష్ట్రంలో పాలన పగ్గాలు చేపడుతోంది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేసింది. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే , కేసీ వేణుగోపాల్ తదితరులు రానున్నారు.ఏఐసీసీ నేతలతో పాటుగా ఇతర రాష్ట్రాల నేతలకు, ముఖ్యమంత్రులకు, మంత్రులకు ఈ మేరకు ఆహ్వానం పంపారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక మంత్రులు, తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ కు కూడా ఆహ్వానం పంపారు.గతంలో తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా వ్యవహరించిన దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, వాయిలార్ రవి, కుంతియా, మాణిక్యం ఠాగూర్ తదితరులను కూడా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలకు ఆహ్వానం పంపారు. ఇక హైకోర్టు చీఫ్ జస్టిస్ తో పాటు వివిధ కుల సంఘాల నేతలకు, మేధావులను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్ మరికొందరు నేతలకు కూడా ఆహ్వానం పంపారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను, ఉద్యమకారులను ఆహ్వానించారు. వీరికి మాత్రమే కాకుండా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపి ప్రజా ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ఆహ్వానం పంపారు.విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగం, సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మనందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిరమ్మ రాజ్య స్థాపనకు సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పారదర్శక పాలన అందించేందుకు, బలహీనవర్గాలు, దళిత, గిరిజన, మైనారిటీ, రైతు, మహిళా, యువత సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మీ అందరి ఆశీస్సులతో ఈ 2023 డిసెంబర్ 7న మధ్యాహ్నం ఒంటిగంట నాలుగు నిమిషాలకు ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయబోతున్నదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మహోత్సవానికి రావాల్సిందిగా అందరికీ ఇదే ఆహ్వానం పంపారు.

## రేవంత్ ప్రమాణ స్వీకారం నేపథ్యం

● స్పెషల్ గెస్టా మరుగుజ్జు దివ్యాంగురాలు
● అక్టోబర్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోనున్న రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ :తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికైన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నుంచి బుధవారం సాయంత్రానికి హైదరాబాద్కు చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం 1:04 నిమిషాలకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆయనతో పాటు కొందరు మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగాయి. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరు కానున్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మరుగుజ్జు దివ్యాంగురాలు రజిని హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆమెకు అధికారులు ఆహ్వాన పత్రాన్ని పంపించినట్లు చెబుతున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బోయగూడ కమాన్లో నివాసం ఉంటున్నారు రజిని. రేవంత్ రెడ్డి సూచనల మేరకు అతిథుల లిస్టో ఆమె పేరును చేర్చినట్లు సమాచారం. అక్టోబర్ 17వ తేదీన ఆమె రేవంత్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలి ఉద్యోగం ఇస్తానని అప్పట్లో రేవంత్ హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం రోజే ఆమెకు ఉద్యోగాన్ని ఇస్తూ సంతకం చేసే అవకాశం ఉందని సమాచారం.

# తిరుమల సమాచారం

### 19న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

# అష్టదళ పాదపద్మ ఆరాధన సేవ రద్దు



తిరుమల మేజర్ న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 23 నుంచి 2024 జనవరి 1వ తేదీ వరకు పది రోజుల వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాలను పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీ మంగళవారంనాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగు పర్యాయాలు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ఈ నెల 19న ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోవు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

## నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి..



విజయవాడ: ప్రభుత్వ నిధులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం అనైతికమని సిటిజన్ ఫర్ డెమొక్రసీ ఫోరం ప్రతినిధులు నిమ్మగడ్డ రమేశ్ కుమార్, తదితరులు బుధవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం రమేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు.ప్రభుత్వం, పార్టీ.. రెండూ సమాంతర వ్యవస్థలు. ప్రభుత్వంపై పార్టీ ప్రభావం పడకూడదు. ప్రభుత్వ వనరులతో, ప్రభుత్వ సిబ్బందితో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం అనైతికం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇటీవల జారీ చేసిన జీవో నెం.7 ద్వారా పబ్లిక్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ పెట్టి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారిక కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు కలిపే నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత గవర్నర్పై ఉంది. అందుకే ఆయన్ను కలిసి రాజ్యాంగబద్ధ పాలన జరిగేలా చూడాలని ఫిర్యాదు చేశాం. పారదర్శకమైన పాలన జరగాలని సిటిజన్ ఫర్ డెమొక్రసీ ఆశిస్తోంది.దేశంలో చాలా మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయి. ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం అనైతికం. ఓటు తొలగించేటప్పుడు సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి.. వివరణ తీసుకోవాలి. పౌరుడు ఎన్నిక చేసుకున్న ప్రదేశంలోనే ఓటు హక్కు కల్పించాలి. నివాసం లేనంత మాత్రాన ఓటు హక్కు తొలగించకూడదు. కేవలం బీఎల్వోల ఫిర్యాదు మేరకు ఓటు హక్కు తొలగిస్తున్నారు అని నిమ్మగడ్డ రమేశ్ కుమార్ వివరించారు.

# సెటిలర్లను ఇక్కడ ఓటేయనీయద్దు

- తెలంగాణాలో ఓటు వేసిన వారిని నిరోధించండి
- ఆంధ్రప్రదేశ్ లో వారు ఓటు వేయకుండా చూడాలి
- ఎన్నికలు పారదర్శకంగా జరగాలనేది సీఎం జగన్ ఆకాంక్ష
- మోసాలు చేయడమే చంద్రబాబు ప్రధాన అజెండా
- ఈసీని కలిసి ఫిర్యాదు చేసిన వైయస్సార్ సిపి నేతలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణాలో ఓటు వేసిన వారిని తిరిగి ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేయకుండా చూడాలని కోరుతూ వినతిపత్రం అందించారు. మంత్రులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, జోగి రమేష్ , శాసనమండలిలో విప్ లేళ్ళ అప్పిరెడ్డి,పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి మీనాను కలసి ఫిర్యాదు చేశారు. తెలంగాణాలో ఓటు వేసిన వారిని తిరిగి ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేయకుండా చూడాలని కోరుతూ వైయస్సార్ సిపి నేతలు ఏపి ఎన్నికల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. సచివాలయంలోని ఎన్నికల కమీషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,జోగి రమేష్,శాసనమండలిలో విప్ లేళ్ళ అప్పిరెడ్డి, పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, గోరంట్ల మాధవ్. మీనాను కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా జరగాలనేది సీఎం జగన్ ఆకాంక్ష అని అన్నారు. దేశంలోగాని, రాష్ట్రంలో గాని వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని అన్నారు. మోసాలు చేయడమే చంద్రబాబు ప్రధాన అజెండాగా పెట్టుకుని పనిచేస్తున్నారని ఆరోపించారు. ఒక సామాజికవర్గం ఓట్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఉన్నాయి. టీడీపీ ప్రలోభాలతో ప్రజలను లోబరుచుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు తాను చేసిన తప్పులు ఇతరులపైకి నెడతూ తనకున్న పచ్చమీడియా సహకారంతో దుష్ప్రచారానికి ఒడిగడుతుంటారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఢిల్లీ వెళ్లి జాతీయ మీడియాలో అబద్ధాలు చెప్పాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రజలు చంద్రబాబు చెప్పేమాటలు నమ్మవద్దని కోరారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ హైదరాబాద్, ఏపీలో రెండుచోట్ల కలిపి 4 లక్షల 30 వేల 264 డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు.ఆ డూప్లికేట్ ఓట్లకు సంబంధించి ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్ కు అందించామని తెలియచేశారు. ముఖ్యంగా డబుల్ ఎంట్రీలు తొలగించాలని మీనాను కోరడం జరిగిందన్నారు. అర్హులైన వ్యక్తికి దేశంలో ఒకచోట ఓటు ఉండాలనేది వైయస్సార్ సీపీ విధానమని ఇదే అంశాన్ని తాము ఇప్పటికే పలుమార్లు ఎన్నికల కమీషన్ కు తెలియచేశామని వివరించారు. తాము అందించిన ఆధారాలను పరిశీలించి ఇలాంటి ఓట్లపై విచారణ జరిపించి తొలగించాలని కోరామని అన్నారు. చంద్రబాబు అక్రమాలకు పాల్పడుతూ తిరిగి తానే వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి వెళ్ళి ఫిర్యాదు చేసే ప్రయత్నం చేస్తున్నారని అసలు చంద్రబాబు ఏమని ఫిర్యాదు చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో 67వ అంబేడ్కర్ వర్ధంతి



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం డా. అంబేడ్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో జగన్రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగుతోందని విమర్శించారు. కేంద్ర నేర గణాంక సంస్థ విడుదల చేసిన 2022 నివేదికలో దళిత-గిరిజనులపై జరుగుతున్న దాడుల్లో రాష్ట్రం దక్షిణ భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలవడం సిగ్గుచేటని విమర్శించారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని పలికే నైతిక అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదన్నారు. జగన్ రెడ్డి కపట ప్రేమను దళితులు తెలుసుకున్నారని, రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించేందుకు దళితులు సిద్దంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఏం ఏ షరీఫ్ గారు, శాసనమండలి సభ్యులు అశోక్ బాబు, పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, దేవతోటి నాగరాజు, కోడూరి అఖిల్, బుచ్చి రాంప్రసాద్, ఏవి రమణ, హసన్ భాష, పర్చూరు కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మిచాంగ్తో వ్యవసాయం అతలాకుతలం

- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే రైతుల ఇబ్బందికి కారణం
- విపత్తు సమయంలో మీనమేషాలు
- యుద్ధ ప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వం తక్షణం స్పందించాలి
- జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్
- టీడీపీ నేత ఆలపాటి రాజేందప్రసాద్ తో కలసి తెనాలి సబ్ కలెక్టర్ కు వినతిపత్రం



తెనాలి, సూర్య బ్యూరో ప్రతినిధి : మిగ్ జాం తుపాను కారణంగా వ్యవసాయం అతలాకుతలం అయిపోయిందని, ప్రభుత్వం రైతుల కష్టాలను గ్రహించి యుద్ధ ప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం నుంచి సకాలంలో స్పందన లేకపోతే రైతు కుటుంబాలు చితికిపోతాయన్నారు. పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం టీడీపీ ఇంఛార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలసి తెనాలి సబ్ కలెక్టర్ ను కలిశారు. మిగ్ జాం తుఫాను కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పంట పూర్తిగా నీటిలో మునిగి ఉన్నందున రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని సబ్ కలెక్టర్ కి తెలిపారు. ఇందుకు సంబంధించి వినతి పత్రం అందజేశారు. డ్రెయిన్లకు మరమ్మతులు చేపట్టి నీరు వెంటనే తొలగించే ఏర్పాటు చేయాలని, పంట నష్టం మీద అంచనాలు వేసే ప్రక్రియ తక్షణం చేపట్టాలని కోరారు. ఓటరు జాబితాలో అవకతవకలు సరిచేసేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను అవకతవకలను తెలియచేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ విపత్తు సమయంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలి. యంత్రాంగం స్పందించి పంట పొలాల్లో ఉన్న నీటిని తొలగించే ఏర్పాటు చేయాలి. అందుకు అవసరం అయిన నిధులు వెంటనే కేటాయించి పనులు చేయిస్తే కొంత వరకు ఉపయోగం ఉంటుంది. ఈ ఏడాది వ్యవసాయం మొదలు పెట్టిన దగ్గర నుంచి రైతు పడిన కష్టం వర్ణణాతీతం. నీరు ఆలస్యంగా అందడం కారణంగానే ఇప్పుడు ఈ కష్టాలకు కారణం. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు నష్టాల పాలవుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సాయం చేయాలి. పంట మురుగు నీటిపారుదల వ్యవస్థను సరిచేయాలి. ప్రధాన డ్రెయిన్లకు మరమ్మతులు చేయాలి. పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలన్నారు.

ఓటరు జాబితాపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి : ఓటరు జాబితాలో అవకతవకలపై కూడా జనసేన టీడీపీల తరవున వినతిపత్రం అందచేశాం. తప్పుల తడకగా మారిన ఓటరు జాబితాపై ప్రజల్లో కూడా ఎన్నో అనుమానాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా జనసేన టీడీపీ కృషి చేస్తాయి. ఈ అంశం మీద సబ్ కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తుపాను కారణంగా 80 శాతం పంటకు నష్టం వాటిల్లింది. చేతికి అందిన సమయంలో పంటలు నష్టపోవడం ఇది పదోసారి. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి గింజా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలి. నీటిపారుదల వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. రూ. 20 కోట్ల నిధులు తినేశారు. రైతుల ఇబ్బందులకు ప్రభుత్వమే కారణం. ఓటరు జాబితా అవకతవకలపై కూడా ఇరు పార్టీల తరవున వినతిపత్రం అందచేశాం. క్లస్టర్లుగా ఏర్పాటు చేసి పరిశీలన చేయాలన్న మనోహర్ చేసిన సూచనకు సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గానికి చెందిన ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్తు సరఫరా త్వరితగతిన పునరుద్ధరిస్తున్నాం



విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ : తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ పునర్నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తునామని ఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపా రు. ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే ఎక్కువ నష్టం సంభవించిన నెల్లూరు జిల్లాకు ఏపిఎస్పిడిసిఎల్ కు సహకరించేందుకు మంగళవారం తరలి వెళ్లిన ఆయన గూడూరు తదితర ప్రాంతాల్లోని సిబ్బందితో సమీక్షలు నిర్వహించి, తిప్పగుం టపాలెం, చెందోడు, కోట, వెనుగుంట పాలెం, మామిడికాలువ తదితర ప్రాంతాల్లో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన సూచ న లనిస్తున్నారు. అదేవిధంగా ఈపిడిసీఎల్ పరిధిలోని రాజమండ్ర, ఏలూరు, విజయన గరం సర్కిళ్ల అధికారులతో ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ విద్యుత్తు సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేందుకు అవసరమైన ఆదేశాలిస్తున్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 సర్కిళ్లలో ప్రధానంగా నష్టం ఏర్పడిన రాజమండ్ర, ఏలూరు, విజయనగరం సర్కిళ్లలో 5 పట్టణాలకు గాను ఐదింటిని, 82 మండలాలకు గాను 77, 2,001 గ్రామాలకు గాను 1,110, 33/ 11 కె.వి. విద్యుత్ సబ్స్టేషన్లు 154 దెబ్బతినగా 150 పునరుద్ధ రించామని, 33కెవి ఫీడర్స్ 139 కి 134, 11కె వి ఫీడర్స్ 761 కి 752, 33కెవి పోల్స్ 24 కి 16, 11కెవి పోల్స్ 717 కి 514, ఎల్టీ పోల్స్ 652 కి 385, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ 397 కి 173, 33 కెవి లైన్స్ 0.65 కి 0.45,11 కెవి లైన్స్ 54.63 కిలోమీటర్స్ కి 46.7, ఎల్టీ లైన్స్ 35.3 కిలోమీటర్స్ కి 24.01, సర్వీస్ కనెక్షన్స్ 14,81,568 కి 14,37,455, వ్యవసాయ కనెక్షన్లు 36,648 కి 35,724 సర్వీసులకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించి మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు 395 ప్రత్యేక బృందాలతో సంస్థ సిబ్బంది రేయింబవళ్ళు కష్టపడి పని చేస్తున్నారని వెల్లడించారు. ఏలూరు సర్కిల్ నుంచి 60 మంది నెల్లూరు సర్కిల్లో విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో అవసరమైన సామాగ్రితో సహకరిస్తున్నారని తెలిపారు.వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్సఫార్మర్లను తాకవ ద్దని ప్రజలకు సూచించారు.

# ఆరోగ్యశ్రీలో మరో సంచలనం

- ఇంటింటికీ సరికొత్త కార్డుల పంపిణీకి జగనన్న ఆదేశాలు
- ఆరోగ్యశ్రీ కార్డు లేని పేద కుటుంబమే ఉండటానికి వీల్లేదు
- రూ.25 లక్షల వరకు పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేలా చర్యలు
- ఈ నెల 18 నుంచి పంపిణీకి సీఎం మార్గదర్శకాలు జారీ
- ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ డేటా మొత్తం ఒకేచోట



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి తమ ప్రభుత్వం మరో సంచలనం దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్లో ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో పలు అంశాలపై మంత్రి విడదల రజిని ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తి బలోపేతం చేసేలా అడుగులు వేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ చికిత్సలను ఏకంగా 3257 కు తీసుకెళ్లారని పేర్కొన్నారు.

రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్న ప్రతి కుటుంబం ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఏకంగా రూ.25లక్షల విలువైన చికిత్సలు సైతం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందేలా మార్పులు తీసుకొచ్చారని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని, ఆమేరకు ఆరోగ్యశ్రీ కార్డులను కూడా పూర్తిస్థాయిలో ఆధునికీకరించామని వెల్లడించారు. ఈ సరికొత్త ఆరోగ్యశ్రీ కార్డులను ప్రతి కుటుంబానికి అతి త్వరలో అందేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే కార్డుల తయారీ ప్రక్రియ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ నెల 18 నుంచి ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ఆ మేరకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1.43 కోట్ల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. సచివాలయాల వారీగా ప్రతి ఒక్కరికి నూతన కార్డులు అందుతాయని చెప్పారు. కార్డుల జారీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా రూపుదిద్దుకుంటున్న ఆరోగ్యశ్రీ కార్డుల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి సూచనలమేరకు అబా ఐడీ నంబర్లు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ , ఆరోగ్య శ్రీ సిఇఓ డాక్టర్ వెంకటేశ్వర్ , డీఎంఈ డాక్టర్ నర్సింహం తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

### డేటా మొత్తం ఒక చోట ఉండాలి

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు సురక్షితంగా నిక్షిప్తమై ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి లక్ష్యం విధించారని చెప్పారు. ఆ మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంస్కరణలు చేపట్టిందన్నారు. మన రాష్ట్రంలో వైద్యం పొందుతున్న అందరి వివరాలను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ , ఆరోగ్యశ్రీ ఇలా ఏ విధంగా వైద్యం పొందుతున్నా సరే ఆయా రోగులందరి వివరాలు ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ మేరకు సాంకేతిక వ్యవస్థను రూపొందించాలన్నారు. గడిచిన ఐదేళ్లుగా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారి వివరాలను సేకరించి భద్రపరచాలని సూచించారు.


## దివిసీమ ప్రాంతంపై తుపాను ఎఫెక్ట్..
# నీట మునిగిన పంటలు..



అమరావతి ... మిగ్ జాం తుపాను ప్రభావానికి దివిసీమ ప్రాంతంలోని అవనిగడ్డ , కోడూరు, నాగాయలంక మండలాల్లోని రహదారులు జలమయమయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతోపాటు ఈదురు గాలులకు వరి పంటలు నేలకు ఒరిగి జలమయమయ్యాయి. మిగ్జాం తుపాన్ బలహీనపడ్డది. ఉత్తరం వైపు కదులుతూ మరింత బలహీనపడే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ఏపీ వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఇక తుపాన్ ఎఫెక్ట్.. ఎయిర్పోర్టు, రైల్వేశాఖపై పడింది. విజయవాడ మీదుగా వెళ్లే 145 రైళ్లు రద్దు అయ్యాయి. గన్నవరం ఎయిర్పోర్టుకు రావాల్సిన పలు విమానాలు రద్దు అయ్యాయి.ఇక మిగ్జాం తుపాన్ ధాటికి ఏపీ అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరణుడు విరుచుకుపడటంతో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. దీంతో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా అరటిపంటపై తుపాన్ ఎఫెక్ట్ పడింది. భీకర గాలులకు అరటి చెట్లు ఎక్కడికక్కడ కుప్పకూలాయి. పంట చేతికొచ్చే సమయంలో నీటిపాలు కావడంతో లబోదిబోమంటున్నారు రైతన్నలు. జిల్లా వ్యాప్తంగా సుమారు 500 ఎకరాల్లో ఉద్యాన పంటలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది.చేతికొచ్చిన పంట దక్కకపోవటంతో పంట పొలాలను చూసి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తుపాను ప్రభావంతో పూర్తిగా నీటి ముంపునకు గురైన పంట పొలాలను అధికారులు పరిశీలించాలని రైతులు కోరారు. ఎకరాకు 40 వేల రూపాయలు నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలిని రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీకి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

- ఇప్పటికే పరిశీలకులు పలు నియోజకవర్గాల్లో సమీక్షలు
- ఓటర్ల జాబితా అవకతవకలపై పూర్తి స్థాయి పరిశీలన
- బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించట్లేదని దేశం ఆరోపణలు
- టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని ఆగ్రహం
- 7న ఢిల్లీకి వెళ్లనున్న టిడిపి అధినేత చంద్రబాబు




అమరావతి .. : కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆంధ్రప్రదేశ్ కు రానున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఈనెల 22, 23 తేదీల్లో పర్యటించనున్నారు. ఓటర్ల జాబితా అక్రమాలపై ప్రతిపక్ష నేతల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఈ బృఎందం ప్రత్యేకంగా పరిశిలించనున్నట్లు తెలిసింది. దొంగ ఓట్ల పేరుతో అసలు ఓట్లను తొలగించారంటూ విపక్ష టీడీపీ పెద్దయెత్తున ఆరోపణలు చేసింది. ఆరోపణలు చేయడమే కాకుండా నేరుగా కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇప్పటికే దీనిపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. ఈసీ అధికారులు తమ పర్యటనలో భాగంగా రాజకీయ పక్షాలను కలవడంతో పాటు ఫిర్యాదులను స్వీకరించనున్నారు.

మరో వైరానుంది. రాష్ట్రానికి వవు టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏపీలో ఓట్ల అక్రమాలపై సీఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చెందిన బృఎందం రాష్ట్రనికి చ్చే ముందే ఢిల్లీ వెళ్లి సీఈసీని కలవాలని చంద్రబాబు నిర్ణయించారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల పరిశీలకులు ఆయా నియోజకవర్గాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కేవలం సచివాలయంలో కూర్చొని ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల జాబితాలో అవకతవకల అంశం రాజకీయం దుమారం రేవుతోంది. అధికార వైసీపీ నేతలే ఓటర్ల జాబితాలో టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని తెలుగు దేశం పార్టీ, జనసేన ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై ఇరు పార్టీలు అటు ఎన్నికల కమిషన్తో పాటు, ఇటు జిల్లాల వారీగా కలెక్టర్లను కలిసి పిర్యాదులు చేస్తున్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా తయారు చేస్తున్నారని టీడీపీ, జనసేన పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలు ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై కూడా కలిసి పోరాటం చేయాలని నిర్ణయానికి వచ్చాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవతవకలను కేంద్రీకరించి వాటిని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని భావిస్తున్నాయి. అందులో భాగంగా రెండు పార్టీలు నేతలు రాష్ట్రంలోని అన్ని నియజకవర్గాల్లోనూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలిస్తున్నారు. కొత్త ఓటర్ల చేరిక, పోలింగ్ బూత్ల మార్పు, ఓటర్ల డబల్ ఎంట్రీపై ప్రతి ఇంటికి వెళ్ళి పరిశీలించనున్నారు.

అక్రమాలకు పాల్పడిన పలువు అధికారులను ఇప్పటికే విధుల నుంచి తప్పించారు. ఇంకా అనేక మంది ఉద్యోగులు... అక్రమాల్లో బాధ్యులుగా ఉన్నారని.. వారు చేసిన అక్రమాలపై విచారణ చేయాలన్న డిమాండ్ టీడీపీ వినిపిస్తోంది. ఎన్నికల సంఘం అధికారులకూ అదే చెప్పనున్నారు.

## నేడు విజయవాడకు సీఎం జగన్

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రేవు(గురువారం) విజయవాడలో పర్యటించనున్నారు. కనకదుర్గమ్మ ఆలయంలో పలు అభివృఎద్ధి పనుల ప్రారంభోత్సవం, భూమి వూజ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం కనకదుర్గమ్మను సీఎం దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో, సీపీ కాంతిరానా టాటా పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ, దుర్గమ్మ గుడిని రూ. 225 కోట్లతో సమగ్ర ప్రణాళికతో అభివృఎద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అమ్మవారి ఆలయాన్ని తీర్చి దిద్దుతాం. అభివృఎద్ధి కార్యక్రమాలకు సీఎం జగన్ రేవు ఉదయం శంకుస్థాపన చేస్తారు. ఎన్నికల సమయంలోనూ అభివృఎద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలుగదు. నాలుగంతస్తుల ఆటోమేటిక్ కార్ పార్కింగ్ సిద్ధం చేస్తున్నాం. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. కొండచరియలు పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. నిరుపయోగంగా వదిలేసిన క్యూలైన్లకు, ర్యాంపు నిర్మించి ఉపయోగంలోకి తెస్తామని తెలిపారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్



నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్. ఈ సినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు. శ్రేష్ఠ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎన్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నాడు నితిన్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీగారు ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ లైన్ చెప్పారు. ఆ తరువాత స్క్రిప్టా మారడానికి టైం పట్టింది. గత ఏడాది ఈ మూవీ షూటింగ్ ప్రారంభం అయింది. నా గత సినిమా సరిగ్గా ఆడకపోవడంతో ఈ ప్రాజెక్ట్ మీద నేను ఎక్కువగా ఫోకస్ పెట్టాను. ఈ మూవీలోని ప్రతీ సీన్, ప్రతీ డైలాగ్ వక్కంతం వంశీగారే రాశాను. ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది. జూనియర్ ఆర్టిస్ట్ కారెక్టర్ పోషించాను. అలా అని వారికి ఉండే కష్టాలను చూపించలేదు. ఇప్పుడు ఆ కష్టాలను చూపించినా జనాలను చూడరు. ఎవరి కష్టాలు వారికే ఉన్నాయి. ఈ మూవీ పూర్తిగా ఎంటర్‌టైన్మెంట్ మోడ్‌లోనే ఉంటుంది. ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ మూవీలో స్క్రీన్ ప్లే కొత్తగా ఉంటుంది. హీరో కారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్గా, కొత్తగా అనిపిస్తుంది. ఇప్పటి వరకు వక్కంతం వంశీ రాసిన కారెక్టర్లలో ఈ కారెక్టర్ ది బెస్ట్ అని చెప్పొచ్చు. ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది. నాగవంశీ గారితో నాకు మంచి సాన్నిహిత్యం ఉంది. అందుకే ట్విట్టర్లో అలా సంభాషించుకున్నాం. నెక్స్ట్‌వారి బ్యానర్లో ఓ సినిమా చేస్తున్నాను. మొన్నీ మధ్యే గుంటూరుకారం సెట్స్కు వెళ్లాను. అక్కడ పాటను చిత్రీకరిస్తున్నారు. సినిమాలో ఆర్టిస్టులంతా ఎంజాయ్ చేస్తూ నటించాం. సెట్స్లో ఎంతో సరదాగా ఉండేది. సీన్లు చేస్తూ ఉన్నప్పుడు కూడా నవ్వుకుంటూ ఉండేవాళ్లం. హారిస్ జయరాజ్ గారి సంగీతం నాకు చాలా ఇష్టం. ఆయన మంచి మెలోడీస్ ఇస్తారు. ఇందులో అన్ని రకాల పాత్రలు బాగా ఇచ్చారు. ఆర్ఆర్ చాలా కొత్తగా ఉంటుంది.

## హాయ్ నాన్న ఎమోషనల్ హై ఇచ్చే వెరీ హ్యాపీ ఫిల్మ్



నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. హాయ్ నాన్న డిసెంబర్ 7న గ్రాండ్ గా విడుదలౌ తుంది. ఈ నేపథ్యంలో హీరో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకు న్నారు. సరదాగా జనరల్ టాపిక్స్, సినిమాల గురించి మాట్లాడుకున్నాం. ఆయన ఒకసారి మనం ఇద్దరు కలసి ఒక పాటకు డ్యాన్స్ చేస్తే బావుంటుందని ఫోన్ చేశారు. కానీ అది కుదరలేదు. అలాంటిది కుదిరితే చేద్దామని అనుకున్నాం. ఆయన ఇప్పటివరకు దాదావు 136 సినిమాలు చేశారట. మా జనరేషన్‌లో అలాంటి నెంబర్‌ని టచ్ చేయలేమని చెప్పాను. హాయ్ నాన్న చాలా హ్యాపీ ఫిల్మ్ అండీ. జెర్సీ చూసి బయటికి వచ్చినప్పుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ వుంటుంది. కానీ హాయ్ నాన్ కి మాత్రం ప్రేక్షకులు నవ్వులతో బయటికి వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై వుం టుంది. నాకు కంఫర్ట్ జోన్ అనేదే లేదు. ఎంటర్ టైనర్స్, కామెడీ సినిమాలు చేసినప్పుడు అది కంఫర్ట్ జోన్ అన్నారు. తర్వాత జెర్సీ చేసినప్పుడు ఎమోషన్ నా కంఫర్ట్ జోన్ అన్నారు. తర్వాత దసరా లాంటి రా ఫిలిం చేశాను. నాకు కంఫర్ట్ జోన్ అనేది లేకుండా చేయడానికే నా ప్రయత్నం. నేను ఇమేజ్ కోణంలో చూడను. కథ నచ్చిందనే దసరా చేశాను. కథ నచ్చిందనే ఇప్పుడు హాయ్ నాన్న చేశాను. దసరా ని ఎం జాయ్ చేశాను. ఇప్పుడు హాయ్ నాన్నని కూడా ఎంజాయ్ చేశాను. ప్రేక్షకులకు కూడా తప్పకుండా ఎం జాయ్ చేస్తారనే నమ్మకం వుంది. హాయ్ నాన్న అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా. టార్గెట్ ఆడియన్స్ కి ఇది ఫేవరేట్ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలుస్తుంది. దర్శకుడు శౌర్యువ్ ఈ కథ చెప్పినప్పుడే చాలా హై ఇచ్చింది. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ వుంటుంది. యానిమల్ తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ సినిమాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీ ని పంచాయి. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్రేవింగ్ వుంటుంది. ఆ స్వీట్ ని ఇచ్చే సినిమాలే లేవు. హాయ్ నాన్న ఆ లోటుని తీరుస్తుంది.

## నా సామి రంగ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్



కింగ్ నాగార్జున అక్కినేని, ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వంలో చేస్తున్న 'నా సామి రంగ' సినిమాని పూర్తిచేసే పనిలో బిజీగా ఉన్నారు. దర్శకుడిగా విజయ్ బిన్నికి ఇది తొలి చిత్రం. ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఆమె పాత్రను వరలక్ష్మిగా తాజాగా పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్తో పాటు విడుదల చేసిన గ్లింప్స్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ కట్టిపడేసింది. ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది త్వరలో విడుదల కానుంది. లిరికల్ వీడియోను లాంచ్ చేయడానికి ముందు పాట ప్రోమోను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. రైతు గెటప్లో నాగార్జున చాలా ఎలిగెంట్ గా కనిపించారు. వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ పై కాలు వేసి బీడీ కాలుస్తూ మాస్ వైబ్ తో ఆకట్టుకున్నారు నాగార్జున. గ్లింప్స్ లో అద్భుతమైన బీజీఎంతో మంత్రముగ్ధులను చేసిన ఎంఎం కీరవాణి ఈ చిత్రంకు అద్భుతమైన సౌండ్ట్రాక్లను అందించారు. ఆల్బమ్లోని అన్ని పాటలకు చంద్రబోస్ లిరిక్స్ రాశారు. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి మ్యాసివ్ బడ్జెట్తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్లో జరుగుతోంది. ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

## దూతకు అద్భుతమైన స్పందన గొప్ప ఆనందం



యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య మ్యాసివ్ బ్లాక్ బస్టర్ 'దూత వెబ్ సిరిస్ తో చాలా గ్రాండ్‌గా ఓటీటీ అరంగేట్రం చేశారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ వెబ్ సిరిస్‌కి క్రియేటివ్ డైరెక్టర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించారు. ప్రియా భవానీ శంకర్, పార్వతి తిరువోతు, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై నిర్మాత శరత్ మరార్ ఈ వెబ్ సిరిస్ ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో ఐదు భాషల్లో ప్రసారమైన దూత వెబ్ సిరిస్ యునానిమస్ బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో బిగ్గెస్ట్ ఓటీటీ హిట్‌గా ప్రేక్షకులని అలరిస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాత శరత్ మరార్ 'దూత' విశేషాలని విలేకరులతో పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌ని జూన్ జులైలోనే పూర్తి చేసి ఫైనల్ కాపీ అమేజాన్ కి ఇచ్చాం. అయితే ఇచ్చిన తరువాత ఎన్నో భాషల్లో డబ్, సబ్ టైటిల్స్ చేసి తరువాత విడుదల చేస్తామని ముందే వివరించారు. ఆ ప్రక్రియకి దాదావు ఐదు నెలలు సమయం తీసుకున్నారు. ఈ ప్రాసెస్ అంతా మాకు కొత్తగా అనిపించింది. అయితే విడుదలైన తరువాత అన్ని వైపుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మంచి ప్రోడక్ట్ చేశామని తెలుసు. అయితే ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన మాకు గొప్ప సంతోషాన్ని ఇచ్చింది. నాగచైతన్య, విక్రమ్.. టీం అంతా రిజల్ట్ పై చాలా ఆనందంగా ఉన్నాము. లాంగ్ ఫార్మట్ స్టోరీ టెల్లింగ్ అనేది ఇండియాలో కొత్త ఫార్మాట్.

## ది గర్ల్ ఫ్రెండ్ మూవీ రెగ్యులర్ చిత్రీకరణ



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దర్శకుడు రాహుల్ రవీందర్ రూపొందిస్తున్నారు. విద్య కొప్పినేని, ధీరజ్ మొగిలినేని నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. సెట్ లోకి లో అడుగుపెట్టిన హీరోయిన్ రశ్మికకు దర్శకుడు రాహుల్ రవీందర్, నిర్మాతలు ఎస్ కేఎన్, దీరజ్ మొగలినినేని, విద్య కొప్పినీడి వెల్ కమ్ చెప్పారు. రశ్మిక, సినిమా టీమ్‌కు అల్లు అరవింద్ తన బ్లెస్సింగ్స్ అందజేశారు. 20 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్ లో రశ్మికతో పాటు కీలక నటీనటులు పాల్గొంటారు. రశ్మిక మందన్న లీడ్ రోల్ లో నటిస్తున్న వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రమిది. ఒక సూపర్ హిట్ సినిమాకు పనిచేస్తున్న పాజిటివ్ ఫీలింగ్, కాన్ఫిడెన్స్ తో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది ది గర్ల్ ఫ్రెండ్ మూవీ టీమ్.

## ఉస్తాద్ కాన్సెప్ట్‌ని హోస్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది

రాక్ స్టార్ మంచు మనోజ్ హోస్ట్గా ఉస్తాద్ ర్యాంప్ ఆడిద్దాం.. పేరిట సరికొత్త టాక్ షో ప్రేక్షకులని అలరించనుంది. పీవుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ టాక్ షో డిసెంబర్ 15 నుంచి ఈటీవీ విన్లో ప్రసారం కానుంది. ఈనేపథ్యంలో ప్రోమో రిలీజ్ ఈవెంట్ ని చాలా గ్రాండ్ గా నిర్వహించారు.



ప్రోమో రిలీజ్ ఈవెంట్ లో మంచు మనోజ్ మాట్లాడుతూ.. ఏడేళ్ళ గ్యాప్ తర్వాత ఏడు అడుగులేసి మళ్ళీ ఇండస్ట్రీలోకి రావడం చాలా ఆనందంగా వుంది. ఇంతకుముందు సినిమాలు చేయాలనే ప్యాషన్, గోల్ తో చేశాను. ఈ ఏడేళ్ళు మీరు చూపించిన భాద్యతగా మారింది. ఇప్పుడు ప్యాషన్ కంటే భాద్యతతో వచ్చాను. గ్యాప్ తీసుకున్నందుకు ఫ్యాన్స్ నన్ను క్షమించాలని కోరుతున్నాను. కానీ సారి థౌజండ్ కాదు లక్ష కోట్లవాలా పటాకులు పేలబోతున్నాయి. అలాంటి టీం దొరికింది. ఈటీవీ నుంచి రామోజీరావుగారు, బాపినీడు గారు, సాయి కృష్ణ, నితిన్, సాయి కిరణ్ అలాగే పీవుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి టీజీ విశ్వ ప్రసాద్ గారు ,వివేక్ కూచిబొట్ల గారు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ షో కాన్సప్ట్ నాకు చాలా నచ్చింది. ఇదొక సెలబ్రిటీ గేమ్ షో. తమని ఎంతగానో అభిమానించే ఫ్యాన్ కోసం ఒక సెలబ్రిటీ ఆడే ఆట ఇది. ఫ్యాన్ కోసం సెలబ్రేటీ ఆట ఆడివాళ్ళకు డబ్బు ఇవ్వడం అనేది చాలా గొప్ప కాన్సప్ట్. ఈ ఆటలో సెలబ్రిటీ గెలుచుకున్న మొత్తాన్ని ఆ అభిమానికి ఇచ్చేస్తాం. అదే ఈ షో స్పెషాలిటీ. ప్రైజ్ మనీ వచ్చేసి.. రూ. 50 లక్షలు, స్పెషల్ గిఫ్ట్ కూడా ఉంటాయి. ఫ్యాన్స్‌కి దగ్గరగా ఉండొచ్చు అనే ఉద్దేశంతో ఈ షో మొదలు పెట్టాం. ఈషో అంతా ఒక కుటుంబంలా పెరుగుతుంది. షో అద్భుతంగా వచ్చింది.

## 103 మిలియన్స్ వ్యూస్‌తో దూసుకెళుతున్న డంకీ డ్రాప్ 4



ఈ ఏడాది షారూక్ బాక్సాఫీస్ దగ్గర మరోసారి డంకీతో మ్యాజిక్‌ను క్రియేట్ చేయబోతున్నారు. డంకీ డ్రాప్ 4గా రిలీజైన డంకీ సినిమా ట్రైలర్ సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తూ దూసుకెళ్తోంది. మనసులను హత్తుకునే భావోద్వేగాలతో రాజ్‌కుమార్ హిరాని సినిమాను చక్కగా రూపొందించారని ట్రైలర్లో తెలుస్తుంది. షారూక్ ఖాన్ సహా తాప్సీ, విక్కీ కౌశల్, తాప్సీ పన్ను, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్, బోమన్ ఇరాని వంటి అద్భుతమైన నటీనటులు వారి వారి పాత్రల్లో ఒదిగిపోయిన తీరు ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్ రైడ్‌లా డంకీ సినిమా ఉంటుందనే భావనను కలిగించింది. షారూక్ ఖాన్ తిరుగులేని చార్మింగ్ లుక్స్కి రాజ్కుమార్ హిరాని భావోద్వేగాలు సిల్వర్ స్క్రీన్‌పై ఓ అద్భుతాన్ని క్రియేట్ చేయనున్నాయి. అందుకు రీసెంట్గా రిలీజైన ట్రైలరే తార్కాణంగా నిలుస్తోంది. డంకీ డ్రాప్ 4 అంటూ మేకర్స్ రిలీజ్ చేసిన ఈ ట్రైలర్‌కు అన్నీ ప్లాట్‌ఫామ్స్‌లో కలిపి 24 గంటల్లో 103 మిలియన్స్ వ్యూస్ రావటమే సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ తెలియజేస్తుంది. పఠాన్, జవాన్ చిత్రాలతో బాక్సాఫీస్ దగ్గర తన రికార్డులను తనే బ్రేక్ చేసుకున్న కింగ్ ఖాన్ షారూక్ ఈసారి ఎలాంటి రికార్డ్స్ క్రియేట్ చేయనున్నారోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డంకీ డ్రాప్ 4 (ట్రైలర్) రిలీజైనప్పటి నుంచి హాట్ టాపిక్‌గా మారింది. డంకీ డ్రాప్ 4ను గమనిస్తే ఆయన సినిమా కోసం ఆయన తన ప్రపంచాన్ని ఎంత అందంగా తీర్చిదిద్దారనే విషయం తెలుస్తోంది. కొన్నిని నిజ ఘటనలను ఆదారంగా చేసుకుని దేశాలకు వెళ్లాలనుకునే స్నేహితుల కథతో రూపొందిన సినిమా ఇది.

## జోరుగా హుషారుగా ట్రైలర్ విడుదల



బేబి చిత్రంతో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న యూత్ఫుల్ కథానాయకుడు విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా. పూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం డిసెంబరు 15న విడుదల కాబోతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను పాపులర్ దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేసి.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రైలర్ విడుదల అనంతరం బుచ్చిబాబు సానా మాట్లాడుతూ.. బేబి సినిమాతో విరాజ్ అశ్విన్ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. విరాజ్, పూజిత కలిసి నటించిన ఈ జోరుగా హుషారుగా సినిమా కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉంది. మంచి కంటెంట్తో ఈ సినిమా తెరకెక్కినట్లుగా అర్థమవుతుంది. చిత్రయూనిట్ మొత్తానికి నా అభినందనలు తెలియజేస్తూ.. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర నిర్మాత నిరీష్ తిరువిధుల మాట్లాడుతూ.. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రమిది. ఇటీవల విడుదల చేసిన టీజర్కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. చిత్ర ట్రైలర్ బుచ్చిబాబుగారి చేతుల మీదుగా విడుదలైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయన చేయబోతున్న చిత్రానికి మా టీమ్ తరవున ఆల్ ద బెస్ట్ చెబుతున్నాము అన్నారు.

## బబుల్గమ్ నుంచి జాను పాట



వెరీ ట్యాలెంటెడ్ రవికాంత్ పేరేవు దర్శకత్వంలో యంగ్ హీరో రోషన్ కనకాల తన తొలి చిత్రం 'బబుల్గమ్' ప్రమోషనల్ మెటీరియల్ తన నటనా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నాడు. మ్యూజికల్ ప్రమోషన్స్లో భాగంగా, మేకర్స్ మూడవ సింగిల్ జాను పాటని విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల చాలా స్టైలిష్గా ఉండే మన సుని హత్తుకొని మెలోడీని కంపోజ్ చేశారు. అనంత శ్రీరామ్ సాహిత్యం ప్రేమకథ లోని బాధను, హీరో హార్ట్ బ్రేక్ ఎమోషన్ ని అద్భుతంగా వర్ణిస్తుంది. లిరిక్స్ లో చాలా డెప్త్ వుంది. పాట మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా వుంది. ఈ అందమైన మాంటేజ్ నంబర్ ని జావేద్ అలీ పాడారు. పాటలో చక్కని ఎక్స్ప్రెషన్స్తో రోషన్ కనకాల మరోసారి ఆకట్టుకున్నాడు. మానస చౌదరి అతని ప్రేయసిగా నిపించింది. పాటలాగా విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. శ్రీచరణ్ పాకాల డిఫరెంట్ ట్రాక్లతో ఆల్బమ్ని స్కోర్ చేశాడు. మొదటి పాట పెప్పీ నంబర్ అయితే, రెండవ పాట సెల్ఫ్ రెస్పెక్ట్ ర్యాప్. మూడో పాట మనసుని హత్తుకునే మెలోడీ. గరుడవేగ, తెల్లవా రితే గురువారం, ఆకాశవాణి చిత్రాలకు పనిచేసిన సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్ కాగా, 'తల్లుమల' ఫేమ్ కేరళ స్టేట్ అవార్డ్ విన్నర్ నిషాద్ యూసుఫ్ ఎడిటర్ గా పని చేస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.